

16వ పేజీలో..

## సజావుగా ధాన్యం కొనుగోళ్లు : కలెక్టర్ ఎం హను మంతరావు


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 17, మే 2025 | 16 పేజీలు





2 లో..

# చెత్తలెక్క.. పక్కాగా ఉండాలి

## మున్సిపాలిటీలలో ఆదాయం పెంపునకు చర్యలు

- నూతన విధానాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వం
- చెత్తతో ఎరువుల తయారీకి నిర్ణయం
- రహదారుల వెంట చెత్త వేస్తే కఠిన చర్యలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు

ఆదాయ వనరులను సమకూర్చుకునే పనిలో మున్సిపాలిటీలు నిమగ్నమయ్యాయి. ఆదాయం వస్తేనే మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుంది. ప్రస్తుతము మున్సిపాలిటీలు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగుతున్నాయి. నిధుల లేమితో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వం నుండి ఆశించిన స్థాయిలో నిధులు విడుదల కావడం లేదు. ఈ క్రమంలో మున్సిపాలిటీల పరిధిలో ఆదాయ వనరులను సమకూర్చుకునే విధానాలను ప్రవేశపెడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఆదాయ వనరులను సమకూర్చే దిశగా నూతన విధానానికి శ్రీకారం చుట్టింది. చెత్తను సేకరించి దానిద్వారా కూడా ఆదాయాన్ని సమకూర్చుకునేలా కొత్త విధానానికి ప్రభుత్వము తెరలేపింది. దీంతో మున్సిపాలిటీలకు ఆదాయం సమకూరనుంది. చెత్త లెక్క పక్కాగా ఉండేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. మున్సిపాలిటీల పరిధిలో చెత్త పరిమాణాన్ని బట్టి పన్నులను విధించేందుకు నిర్ణయించారు. ఇప్పటికే మున్సిపాలిటీలలో పన్నులు విధించి వసూలు చేస్తున్నప్పటికీ ఇకనుంచి చెత్త పరిమాణాన్ని బట్టి కూడా పన్నులు వసూలు చేసేలా ప్రభుత్వము కొత్త విధానానికి శ్రీకారం చుట్టింది. దీంతో మున్సిపల్ అధికారులు విధానాన్ని అమలు చేసేందుకు ఫోకస్ పెట్టారు.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

చెత్త సేకరణకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమిస్తున్నారు. ఈ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తే స్వచ్ఛ సర్వేక్షన్ లో మంచి ర్యాంకులు సాధించవచ్చు. తడి చెత్త, పొడి చెత్త డంపింగ్ యార్డుకు తరలించి వేరు చేసిన మీదట తడి చెత్తతో ఎరువులను సైతం తయారు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా మున్సిపాలిటీలలో ఘన వ్యర్థాల నిర్వహణలో నిబంధనలు పాటించే విధంగా కసరత్తు చేస్తున్నారు. గృహాల నుండి సేకరించే చెత్త తో పాటు దుకాణాల ద్వారా వచ్చే వ్యర్థాలకు ఇకనుంచి పక్కాగా లెక్క ఉండే విధంగా అధికారులు కార్యాచరణ



16వ పేజీలో..

# బీభత్సం సృష్టించిన అకాల వర్షాలు

- పిడుగుపాటుకు గుర్రె రెండు పాడి గేదెలు, 13 గొర్రెలు
- ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్.. విరిగిపోయిన 27 విద్యుత్ స్తంభాలు
- తడిసి ముద్దయిన ధాన్యం రాశులు..
- కుకటి వేళ్ళతో కూలిపోయిన మహా వృక్షాలు
- నిచ్చిపోయిన రవాణా సౌకర్యాలు
- యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టిన విద్యుత్ అధికారులు
- కూలిన చెట్లను తొలగించిన అధికారులు





9వ పేజీలో..

# నేరాల నియంత్రణకే.. కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

- అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్ కు అందించాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్
- మాన్యంచెల్క లో 320 మంది పోలీసులతో కార్డన్ సెర్చ్

# చెత్త లెక్క పక్కాగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి..)



రూపొందిస్తున్నారు. చెత్త పరిమాణం ఆధారంగా వాణిజ్య కేంద్రాలను విభజించేలా నిర్ణయించారు. ప్రాంతాన్ని బట్టి వాణిజ్య కేంద్రాల్లో చెత్త పరిమాణాన్ని లెక్కపెట్టి పన్ను వసూలు చేసి మున్సిపాలిటీలకు ఆదాయం వచ్చేలా కసరత్తు చేస్తున్నారు. దుకాణ సముదాయాలకు క్యూఆర్ కోడ్ అమలు చేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అన్ని మున్సిపాలిటీల లో గృహాలన్నింటికీ ఇంతకుముందే జియో ట్యాగింగ్ చేసి మ్యాపింగ్ చేశారు. నగరాలలో ఏ విధంగా అమలు చేస్తున్నారో మున్సిపాలిటీలలో వాణిజ్య ప్రాంతాల్లోని చెత్త సేకరణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి చెత్తను లెక్కించి అందుకు అనుగుణంగా పన్నులు వేయాలని అధికారులు నిర్ణయించారు. ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న ప్రతి దుకాణాన్ని గుర్తించి జియో టాకింగ్ లో పొందుపరిచిన లెక్కల ఆధారంగా దుకాణ సముదాయాలకు క్యూఆర్ కోడ్ తో కూడిన నంబర్ కేటాయిస్తారు. స్థానికత ఆధారంగా మ్యాపింగ్ చేస్తారు. మున్సిపాలిటీల పరిధిలో సూపర్ మార్కెట్లు, దుకాణాలు, ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రైవేట్ సంస్థలు, హోటల్స్, రెస్టారెంట్స్, దాబాలు, మాంసం విక్రయ దుకాణాలకు క్యూఆర్ కోడ్ను అమర్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఆ తర్వాత ఏ దుకాణానికి ఎంత చెత్త వస్తుందో లెక్కలు వేసి పరిమాణాన్ని బట్టి పక్కాగా పన్ను విధిస్తారు. ఈ విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తే మున్సిపాలిటీలు స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా ర్యాంకులు సాధించవచ్చు. అంతేకాకుండా ప్రధాన రహదారుల వెంట చెత్త వేయకుండా కార్యాచరణ తయారు చేస్తున్నారు. రహదారుల పక్కన చెత్త వేస్తే కఠినంగా చర్యలు తీసుకునేందుకు మున్సిపాలిటీ అధికారులు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో దుకాణాల నుండి నేరుగా చెత్త సేకరణకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట మున్సిపాలిటీలో 48 వార్డులు, కోదాడ మున్సిపాలిటీలో 35వార్డులు, హుజూర్నగర్ మున్సిపాలిటీలో 28 వార్డులు, నేరేడుచర్ల మున్సిపాలిటీలో 15 వార్డులు, తిరుమలగిరి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉన్నాయి. రోజువారీగా ఆయా వార్డుల్లో ఎంత మెట్రిక్ టన్నుల్లో చెత్త వస్తుందో అధికారులు అంచనా వేశారు. అందుకు అనుగుణంగా పన్నులు విధిస్తారు. దీంతో మున్సిపాలిటీలకు ఆదాయం వస్తుంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు, నల్లగొండ జిల్లాలో 8, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా మున్సిపాలిటీ లలో చెత్త పరిమాణాన్ని బట్టి పన్నులు విధించే విధానాన్ని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా తడి, పొడి చెత్త డబ్బాల్లో వేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలి. వ్యాపార దుకాణాల వారు కూడా ఈ పద్ధతులను పాటించాల్సి ఉంటుంది. మున్సిపాలిటీల పరిధిలో ఆటోలు, ట్రాక్టర్ల ద్వారా సేకరించిన చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తారు. తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తారు. తడి చెత్త తో ఎరువులు తయారీ చేయనున్నారు. సహజ సిద్ధంగా లభించే ఎరువులు పంట పొలాలకు ఎంతో ప్రయోజనాన్ని కల్పిస్తాయి. ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం సహజసిద్ధమైన ఎరువులను రైతులకు అమ్మితే మున్సిపాలిటీలకు ఆదాయం వస్తుంది. తడి పొడి చెత్తను వేరువేరు డబ్బాలలో డంపింగ్ యార్డుకు తరలించి ఎరువుల తయారీకి కార్యాచరణ రూపొందిస్తున్నారు. గ్రామాలలో సైతం ట్రాక్టర్ ద్వారా చెత్తను డంపింగ్ యార్డుకు తరలిస్తున్న సంగతి తెలిసిందే.

కానీ తడి పొడి చెత్తను వేరు చేసి ఎరువులను తయారు చేయడంలో అధికారులు విఫలమయ్యారు అని విమర్శలు వస్తున్నాయి. తడి చెత్త తో ఎరువులు తయారు చేయాలంటే ప్రత్యేకమైన సిబ్బంది ఉండాలని ఎప్పటినుంచో అధికారులు, మాజీ సర్పంచులు చెబుతూ వచ్చారు. ప్రత్యేక సిబ్బంది ని నియమించకపోవడంతో గ్రామాల్లో సైతం ఎరువుల తయారీ అంతంత మాత్రమే కొనసాగింది. ఎక్కడ కూడా పూర్తిస్థాయిలో అమలు జరగలేదు. ప్రస్తుతము రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో మాత్రం చెత్తను పకడ్బందీగా సేకరించి తడి పొడి చెత్తను వేరు చేసి పరిమాణాన్ని బట్టి పన్ను విధించి మున్సిపాలిటీలకు ఆదాయాన్ని సమకూర్చుకునే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది. సాధ్యమైనంత తొందరలో ఈ విధానాన్ని అమలు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

# ప్రాణం ఖరీదు రూ.2.5లక్షలు ?

**-విద్యుత్‌ఘాతానికి గురై యువకుడు మృతి**

**-ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజా,దళిత సంఘాలు**

**-నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడమే కారణం అంటూ మండిపాటు**

**-కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**





భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ప్రధాన కేంద్రంలో శుక్రవారం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నిత్యం రద్దీగా ఉండే బస్టాండ్ ఎదురుగా గల ఓ ప్రముఖ వ్యాపారవేత్తకు చెందిన లాడ్జీ కొరకు ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కనెక్షన్ మీద ప్రమాదవశాత్తు సోమిడి వంశీ (24) అనే యువకుడు పడి మృతిచెందిన ఘటన వెలుగు చూసింది. ములుగు జిల్లా వాజేడు మండలం జగన్నాధపురం గ్రామానికి చెందిన వంశీ పట్టణంలోని జాగృతి హస్పిటల్‌లో బ్లడ్ టెస్ట్‌లో ల్యాబ్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్నాడు. సదరు లాడ్జీ పక్కనే నివాసం ఉంటున్న వంశీ ప్రతి రోజు మాదిరిగానే శుక్రవారం ల్యాబ్‌కు బయలు దేరగా మెట్లపై నుంచి కిందకు దిగుతున్న క్రమంలో విద్యుత్ వైర్ తగిలి ఒక్కసారిగా ప్రాణం కోల్పోయాడు. కాగా వెంటనే విషయం తెలుసుకున్న పలు పార్టీల నాయకులు, దళిత సంఘ నాయకులు, కుటుంబసభ్యులు వంశీ మృతదేహంతో లాడ్జీ ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. లాడ్జీని సీజ్ చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇచ్చిన, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. విద్యుత్ శాఖ ట్రాన్స్‌ఫార్మర్‌ను నేషనల్ హైవే రోడ్డుపై నిర్మించారని, అదేవిధంగా నిర్లక్ష్యంగా వ్యవహరించి ట్రాన్స్‌ఫార్మర్‌ను బహిరంగంగా వదిలివేశారని మండిపడ్డారు. రూమ్ నుంచి వస్తున్న వంశీ మెట్ల దగ్గరగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తగలడం వల్లనే ఈ ఘటన జరిగిందని పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్‌లకు అధికారులు ఏ నిబంధనలను అనుసరించి అనుమతులు ఇస్తున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా లాడ్జీ యజమాని కూడా కోట్లు వెచ్చించి చట్టాలకు విరుద్ధంగా లాడ్జీ కట్టారని, ధనార్జనే ధ్యేయంగా నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు కానీ కనీసం ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ రక్షణ కవచం లాంటివి వేయలేకపోయారని వాపోయారు. ఇది కేవలం విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, లాడ్జీ యజమాని అహంకారం మూలంగానే జరిగిందని, జనాలు చస్తే చావని అన్నట్లుగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసి బహిరంగంగా వదిలివేశారని ఆరో పించారు. దీనికి జవాబుగా డీఎంఎల్‌టీ చదు వుకున్న పేద విద్యార్థి బలయ్యాడని ఆవేదన వ్య క్తం చేశారు. ఇందుకు కారకులైన విద్యుత్ శాఖ అధికారులను సస్పెండ్ చేయాలి, లాడ్జీ యజ మానిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

అసలు ఏజెన్సీ ఏరియాలో నిర్మాణ కార్యకలాపాలు తలపెట్టినప్పుడు అన్ని శాఖల తరుపున నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ (ఎన్‌వోసీ) ఇవాల్సి ఉంటుందని, కానీ కొందరు ఎన్‌వోసీను పొందకుండా ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన బిల్డింగ్‌లను నిర్మిస్తున్నారని, గతంలో ఈ విషయంపై సంబంధిత అధికారులకు అనేక సార్లు ఫిర్యాదు చేసినా అధికారులు విచారణ చేసి చర్యలు చేపట్టడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. ఆర్ అండ్ బీ రోడ్డు పక్కనే ఉన్న డ్రైన్‌ను మూసివేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేసినా అధికారులకు కనపడడం లేదా ప్రశ్నించారు. ఇటువంటి ఘటనలు భద్రాచలం ఎన్ని జరిగినా అధికారులు మాత్రం కళ్ళున్న కబోద్దులా వ్యవహరిస్తున్నారని, అకస్మాత్తుగా ఏదైనా ప్రమాదం జరిగితే ఉరుకులు పరుగులు పెడుతూ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తుంటారని ఆరోపించారు. వెంటనే కారకులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు సంఘాల నాయకులు నిరసన ఉద్రిక్తతమవుతున్న తరుణంలో పట్టణ సీఐ నాగరాజు, ఎస్సైలు స్వప్న, రామకృష్ణలు జోక్యం చేసుకుని శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా వ్యవహరించారు. వెంటనే మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడు వంశీ తండ్రి మాణిక్యం ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై స్వప్న కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**-ప్రాణం ఖరీదు రూ. 2.5లక్షలు ?**

వంశీ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా కుటుంబసభ్యులతో సదరు లాడ్జీ యాజమాన్యంను తప్పించేందుకు లాడ్జీ తరుపున కొందరు వ్యక్తులు కేసు పెట్టుకుండా బేరాసారాలు కుదిర్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. వంశీ తనంతట తాను తాను జారి పడినట్లుగా ఫిర్యాదు ఇవ్వమని ఒత్తిడి తెచ్చినట్లు, రూ. 2.5లక్షలకు బేరం కుదిర్చినట్లు వినికిడి. భద్రాచలం పట్టణంలో నిబంధనలను విస్మరించి ప్రజల ప్రాణాలను బలిగొని డబ్బు కట్టలతో నోర్లు మూపించడం పరిపాటిగా మారిందని పలు ప్రజాసంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిండు ప్రాణాలను బలికొన్న వ్యక్తులు డబ్బు కట్టలు విసిరేసి సులువుగా చట్టం నుంచి శిక్ష పడకుండా తప్పించుకుంటున్నారని, ఏది ఏమైనా సంబంధిత ఉన్నతాధికారులు దృష్టి సారించి సమగ్ర విచారణ జరిపించి కారకులకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడిగా జక్కుల నవీన్

*హుజూర్ నగర్ టౌన్, మే 16, ప్రభాతవార్త :*



కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్ లీగల్ సెల్ విభాగం అధ్యక్షుడిగా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన జక్కుల నవీన్ ను నియమిస్తూ రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం నియామక పత్రాన్ని హైదరాబాదు లో ని కార్యాలయంలో జక్కుల నవీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియామకం కాబడిన లీగల్ సెల్ అధ్యక్షుడు జక్కుల నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు గుర్తించి హుజూర్ నగర్ నియోజకవర్గ న్యాయ విభాగ కమిటీ అధ్యక్షుడిగా తనను నియమించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తన నియామకానికి సహకరించిన నియోజ కవర్గ కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞత లు తెలిపారు. హుజూర్ నగ ర్ నియోజక వర్గంలో కాంగ్రెస్ పార్టీకి న్యాయ పరమైన అంశాల్లో తగు సల హాలు, సూచనలు చేస్తూ చట్ట ప్రకారం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాన ని తెలిపారు. న్యాయ విభాగ నూతన కమిటీ అధ్యక్షుడిగా జక్కుల నవీన్ నియామకం పట్ల పలువురు నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసి ఆయనకు అభినందనలు తెలిపారు.

## గంగమ్మ మృతికి ఎమ్మెల్యే వీరేశం నివాళి

*కట్టంగూర్, మే 16, ప్రభాతవార్త*





కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కాముల శేఖర్ యాదవ్ మాతృమూర్తి ముక్కాముల గంగమ్మ అనారోగ్యంతో మరణించగా ఆమె మృతదేహానికి నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వీరేశం వెంట కట్టంగూర్ మాజీ జెడ్పిటిసిలు మాద యాదగిరి, సుంకరబోయిన నరసింహ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీలు గట్టిగార్ల సత్తయ్య, అయితగోని నరసింహగౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి శివ శంకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, కొంపెల్లి యాదయ్య గౌడ్, మర్రి రాజరత్నం, సోమగాని రామకృష్ణ గౌడ్ గోషిక అంజన్ కుమార్, బుచ్చాల వెంకన్న గౌడ్, బెజవాడ సైదులు, ముత్యాల లింగయ్య, కానుగు లింగయ్య, కానుగు శ్రీను, కొంపెల్లి సైదులు, చిక్కుల్ల లింగయ్య, యర్కల సైదులు గౌడ్, మద్దెల గణేష్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

*కూసుమంచి, మే 16 (ప్రభాతవార్త) :*

ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులతో విద్యాబోధన కల్గి ఉందని, మంచి ఫలితాలు వస్తున్నాయని జీళ్ళచెరువు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ రావు తెలిపారు. శుక్రవారం జీళ్ళచెరువు గ్రామంలోని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తుమ్మా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులతో కలిసి మందుల బజార్, వడ్రంగి బజార్ లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలకు తమ పిల్లలను పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులతో పాటు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, దుస్తులను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని హెచ్ఎం శ్రీనివాస్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనేక రకాలుగా ప్రయోజనాలు ఉన్నాయని, ఉచితంగా చదువులను అందిస్తున్నామని, నాణ్యమైన విద్యాబోధన ఉంటుందన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆలోచించాలని ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరారు. పూర్వ విద్యార్థి పెండ్ర అంజయ్య మాట్లాడుతూ జీళ్ళచెరువు ఉన్నత పాఠశాలలో విద్యార్థులసంఖ్య తగ్గిపోతుందని, మన ఊరి కోసం, మన పిల్లల చదువుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని అన్నారు. తద్వారా పాఠశాలను రద్దు చేసే అవకాశం ఉందన్నారు. మన పాఠశాలను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత జీళ్ళచెరువు గ్రామస్తులకు ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో ఐతగాని నాగేశ్వరరావు,చంద్రశేఖరరావు, పద్మజ, నీరజ, నందమూరి నరసింహ రావు, అరుణ, సన్నీ, వెంకన్న, రమేష్, నగేష్, అప్పారావు, లింగయ్య, వీరబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులు ఛేదించిన పోలీసులు



*వలిగొండ మే 16 ప్రభాతవార్త :*

మండలంలోని సంగం గ్రామం మూసీ నదిలో శవమై కనిపించిన పేరు సురేష్ హత్య కేసును వలిగొండ పోలీసులు చేదించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్లో రామన్నపేట సీఐ కేసు వివరాలు వివరించారు. మృతుడు భువనగిరి పట్టణం సింగన్న గూడానికి చెందిన బెరు సురేష్ వృత్తిరీత్యా కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.అతని భార్య మంగా మరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకొని ప్రియుడు పల్లెర్ల సామితో కలిసి ఈనెల 14న భర్త సురేష్ ని చంపి వలిగొండ మండలం సంగం గ్రామం మూసీ నదిలో పడవేసిందని తెలిపారు బీరు మంగ,పల్లెర్ల స్వామిలను జ్యూడిషల్ రిమాండ్ కు పంపించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*చిట్యాల, మే 16, ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన చిట్యాల పట్టణంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరములు ప్రకారం ఆంధ్రప్రదేశ్ లోని పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం తంగెడ గ్రామానికి చెందిన తోకల శ్రీనివాస్ తన తల్లి నాగమ్మ తో కలిసి హైదరాబాదు నుండి స్వగ్రామానికి వెళ్తున్నాడు. చిట్యాల శివారులోని ధూమ్ పంజాబీ డాబా వద్దకు రాగానే ఏపీ 39 టి కె 5119 లారీ డ్రైవర్ నిరక్ష్యంగా ఎలాంటి సిగ్నల్ లేకుండా జాతీయ రహదారి పైకి వచ్చాడు. సంఘటనలో లారీని శ్రీనివాస్ ప్రయాణిస్తున్న కారు ప్రమాదవశాత్తు ఢీకొట్టింది. తీవ్ర గాయాలైన శ్రీనివాసును నార్కట్పల్లి సమీపంలోని కామినేని ఆసుపత్రికి తరలించగా డ్యూటీ డాక్టర్ పరీక్షి ంచి శ్రీనివాసు మృతి చెందినట్లు తెలిపారు.

## అగ్ని ప్రమాదంలో మామిడి తోట దగ్ధం

*సంస్థాన్‌నారాయణపురం, మే 16 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారయణపురం మండలం వావిళ్లపల్లి గ్రామంలో శ్రీరాముల మైసయ్యకు చెందిన మామిడి తోట గురువారం అగ్ని ప్రమాదానికి గురై దగ్ధమైన సంఘటన చోటు చేసుకుంది. బాదిత రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తోట సమీపంలో ఉన్న బీడు భూముల్లో ఉన్న చెత్తకు నిప్పు పెట్టారు. కాస్త ఈదురు గాలులకు మంటలు విస్తరించి పక్కనే ఉన్న మామిడి తోటలో పడి తోట దగ్ధమైందన్నారు. దీంతో చేతికి వచ్చిన పండ్ల చెట్లు పూర్తిగా కాలిపోవడంతో సదరు రైతు తీవ్రంగా నష్టపోయాడన్నారు. ప్రమాదానికి గల కారణాలను పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని బాదిత రైతు పక్షాన సమీప రైతులు పోలీసు, వ్యవసాయ శాఖ అధికారులను కోరుతున్నారు.

## రైతులు వరి కొయ్యలను తగులబెట్టవద్దు

*కూసుమంచి, మే 16 (ప్రభాతవార్త) :*

రైతులు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య రైతులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కూసుమంచి మండలంలోని జుజ్జుల్ రావుపేట గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టిన రైతుల వ్యవసాయ క్షేత్రాలను ఆయన సందర్శించారు. రైతులతో మాట్లాడుతూ.. పంట అవశేషాలు ఒక టన్ను వరిగడ్డి కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ కార్బన్ కోల్పోవడం జరుగుతుందని, అదేవిధంగా 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్, 199 కిలోల బూడిద, 2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలై వాయు కాలుష్యం అవుతుందని, తద్వారా మానవుల ఊపిరితిత్తులకు సమస్యలు కలిగించే క్యాన్సర్ కారకాలు విడుదలవడం ద్వారా కలిగే నష్టాలు గురించి రైతులకు వివరించారు. పంట అవశేషాలను కాల్చకుండ పంటల నుండి వచ్చే అవశేషాలు ఏ విధంగా వినియోగించుకోవాలి స్వల్పకాలిక వరి రకాలను ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్థాలను నేలలో కలియదున్ని వరిగడ్డిని తొందరగా అనగా 15 నుండి 20 రోజులలోపు కుల్లడానికి సింగిల్ సూపర్ పాస్ఫేట్ లేదా సూక్ష్మజీవుల నుండి తయారు చేసిన పదార్థాలను ఉపయోగించి త్వరగా పంట వేసుకోవడం, కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని సూచించారు. పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి ముగ్గురు కి గాయాలు





*మునగాల మే 16 ప్రభాతవార్త*

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గరి కి గాయాలైన సంఘటన మండల పరిధిలోని బారాఖత్ గూడెంలో శుక్రవారం తెల్లవారు జామున చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తున్న కారు డ్రైవర్ అతివేగం అజాగ్రత్తతో నడుపుతూ జాతీయ రహదారిపై డివైడర్ పై ఉన్న ఇనుప పోలు కు ఢీకొట్టడంతో కార్ నడుపుతున్న డ్రైవర్ మహమ్మద్ అబ్దుల్ కలీక్ 25 తీవ్ర గాయాలయి చికిత్స కు తరలిస్తుండగా మృతి చెందాడు .మహమ్మద్ అబ్దుల్ ఖలీక్ తండ్రి మహమ్మద్ అబ్దుల్ ఖలీల్, వయస్సు: 25 సం!!లు, నివాసం: సనత్ నగర్, హైదరాబాద్ నుంచి అతని స్నేహితులు మహమ్మద్ కైసర్ అలీ, అబ్దుల్లా అంజాద్ లు వారి స్నేహితుడు అయిన దిలీప్ కుమార్ యొక్క గిళీ10నిబి1262 నెంబర్ గల కార్ ను తీసుకొని డ్రైవర్ మహమ్మద్ యాసీన్ ఖాన్ నడుపుచుండగా హైదరాబాద్ నుండి విజయవాడ కు మేకలు కొనుకరావడానికి వెల్లుచున్నారు, మార్గ మద్యలో మహమ్మద్ అబ్దుల్ ఖలీక్ కారు తీసుకొని తను నడుపుకుంటు వస్తున్నారు. బరాఖత్ గూడెం గ్రామం ఫ్లై ఓవర్ మీదికి వచ్చేసరికి మృతుడు కార్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపినందున కార్ అదుపు తప్పి కుడి వైపు డివైడర్ కు గుద్దుకొని రోడ్డు మీద పడినది, మృతునికి తలకు, ఇతర చోట్ల బలమైన గాయాలు తగిలినవి. కోదాడ హాస్పిటల్ కు 108 అంబులెన్స్ లో తరలిస్తుండగా మార్గ మద్యలోకి వెళ్ళేసరికి చనిపోయినాడు. మిగతా వారికి స్వల్ప గాయాలు అయినవి. మృతుడు హౌస్ కీపర్ గా ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు.మృతుని స్వంత బాబాయి మహమ్మద్ అబ్దుల్ హబీబ్ ఫిర్యాదు మేరకు, తిళీ।, డి. వెంకటరత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## బంగారు గొలుసు చోరీ....

*. ప్రభాతవార్త నక్రేకల్ మే 16*

నకిరేకల్ మండలంలోని దొంగలు రెచ్చిపోతున్నారు, మండలంలోని మర్రుర్ గ్రామానికి చెందిన పుట్ట చంద్రమ్మ అనే మహిళ గురువారం ఇంటి ముందు కూర్చొని ఉండగా గుర్తు తెలియని యువకులు వచ్చి మెడపై ఉన్న రెండున్నర తులాల బంగారు గొలుసు ఎత్తుకెళ్లారు, బాధితురాలి ఫిర్యాదు మేరకు నకిరేకల్ ఎస్ఐ లచ్చిరెడ్డి తెలిపారు.

## పిడుగుపాటుకు 13 గొర్రెలు మృతి

*అడ్డగూడూరు, మే 16 ప్రభాత వార్త :*



పిడుగుపాటుకు గురై 13 గొర్రెలు మృతి చెందిన సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని రేపాక (డి )గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది.. బాధిత రైతులు తెలిపిన వివరాల ప్రకారం ముక్కాముల మహేష్ చెందిన 7 గొర్రెలు, గొలుసుల నర్సయ్య 3 గొర్రెలు, గొలుసుల సీతారాము 2 గొర్రెలు, ముక్కామల మల్లయ్య 1 మొత్తం 13 గొర్రెలు మృతి చెందాయి. శుక్రవారం పశు వైద్యాధికారి అనిల్ కుమార్ రెడ్డి, ఆర్ ఐ రాజేష్ పిడుగుపాటుకు మృతి చెందిన గొర్రెలను పంచనామా చేసి పై అధికారులకు నివేదిక అందించారు. ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు.

## విద్యుత్ మోటార్ల కేబుల్ దొంగ అరెస్టు రిమాండ్

*నేరేడుచర్ల మే 16 ప్రభాతవార్త*

వ్యవసాయ విద్యుత్ మోటార్ల కేబుల్ వైర్లను దొంగతనానికి పాల్పడ్డ మిర్యాలగూడ మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన పస్తం అశోక్ అలియాస్ అనిల్ కుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎస్ ఐ రవీందర్ శుక్రవారం తెలిపారు, రామాపురం శివారులో ఈనెల 13న రాత్రి సుమారు 20 వేల విలువగల10 వ్యవసాయ విద్యుత్ మోటార్ల కేబుల్ వైర్లను దొంగిలించి ఈనెల 15న మోటార్ సైకిల్ పై కేబుల్ వైర్లను విక్రయించడానికి మిర్యాలగూడ వెళ్తుండగా వాహన తనిఖీలో భాగంగా మండలంలోని చిల్లేపల్లి గ్రామంలో పట్టుకొని కేబుల్ వైర్లను మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి నేడు రిమాండ్ పంపినట్లు ఎస్ఐ పేర్కొన్నారు

# రోడ్డు పనుల పేరుతో చెరువు మట్టి తరలింపు-అడ్డుకున్న గ్రామస్తులు

### ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కాంట్రాక్టర్ కావడంతో రంగంలోకి రెవెన్యూ పోలీస్ అధికారులు

*అనంతగిరి మే 16 ప్రభాత వార్త :*

ప్రభుత్వ చెరువుల నుంచి ఏలాంటి మట్టిని తరలించాలన్న సంబంధిత అధికారుల నుంచి అనుమతి తీసుకోవాలని నిబంధనలో ఉన్నా ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ప్రభుత్వ





చెరువుల నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ చెరువులను కాపాడాల్సిన అధికారులు మోనం పాటించపట్ల పలు అనుమానాలు తలెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో అక్రమంగా అనుమతులు లేకుండా గిద్దెకుంట చెరువు నుండి తరలిస్తున్న మట్టి వాహనాలను గ్రామస్తులు అడ్డుకున్నారు. రోడ్డు పనుల పేరుతో మట్టిని దళారులు వాణిజ్య అవసరాలకు తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. రెవెన్యూ అధికారులు అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వారికి వత్తాసు పలుకుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడు కాంట్రాక్టర్ కావడంతో అనుమతులు లేకుండానే మట్టిని తరలిస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. సామాన్యులు ఇల్లు కట్టుకునేందుకు పిరికడు మట్టి చెరువు నుండి తరలించాలన్న అనుమతులు కావాలంటూ నిబంధనలు సూచించే అధికారులు ఆ బడా మాజీ ప్రజాప్రతినిధికి నిబంధనలు ఎందుకు వర్తించడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. పేదవాడికి ఒక న్యాయం ప్రజాప్రతినిధులకు ఒక న్యాయమా అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ రెవెన్యూ అధికారులు అనుమతులు లేకపోయినా ఉన్నాయని గ్రామ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని చెరువు మట్టిని వివిధ అవసరాలకు గ్రామానికి ఉపయోగపడే విధంగానే ఉపయోగించాలని మట్టిని తరలించడం ద్వారా రానున్న రోజుల్లో గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటామని తెలియజేశారు. గ్రామం నుండి మట్టిని



తరలించడం ద్వారా రోడ్లు పూర్తిగా ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ఉన్నత అధికారులు స్పందించి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మట్టి తవ్వకాలను వెంటనే నిలుపుదల చేసి గ్రామంలో బహుళ ప్రయోజనాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## దేవస్థాన కమిటీకి దస్తావేజులు అందజేత



*మునగాల మే 16 ప్రభాతవార్త*

శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయానికి ఎకరం భూమి తన తధానంతరం చెందాలని కీర్తిశేషులు పెనుగొండ విశ్వనాథం సీతారత్నం వాగ్దానం మేరకు శుక్రవారం కుమార్తెలు అట్టి భూమిని దేవాలయం పేరున రిజిస్ట్రేషన్ చేసి రిజిస్ట్రేషన్ దస్తావేజులు దేవాలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానా అధ్యక్షులు తూముల. వీరస్వామి మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి గ్రామానికి చెందిన పెనుగొండ. విశ్వనాథం సీతారత్నం పేరు మీదుగా భూమి ఇవ్వడం అభినందనీయమన్నారు. రామలింగేశ్వర ఆలయ దేవాలయం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నల్లపాటి శ్రీనివాస్ గంధం అంజయ్య పివిడి ప్రసాద్ ఉపేందర్ సైదారావు గురుమూర్తి వెంకన్న విశ్వనాథం కుమార్తెలు పాల్గొన్నారు.

## టిప్పర్ల రాకపోకలను నిలిపివేయించాలి

*నడిగూడెం, మే 16, ప్రభాతవార్త*

:మండల కేంద్రమైన నడిగూడెంలో మట్టిలోడుతో తిరుగుతున్న టిప్పర్లను నిలిపివేయించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ టిప్పర్ల రాకపోకలు నడిగూడెం లో ప్రమాదకరంగా తయారైంది అన్నారు. విపరీతంగా దుమ్ము, ధూళి వస్తుండడంతో దుకాణాల నిర్వాహకులు, హోటల్స్ యజమాను లు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రహదారులు ఇరుకుగా ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. రహదారులపై వాటర్ కూడా చల్లకపోవడంతో దుమ్ము లేచి ఉండలేని పరిస్థితి నెలకొందన్నారు. అధికారుల స్పందించి వెంటనే మట్టిలోడుతో వెళ్తున్న టిప్పర్లను నిలిపివేయించాలని సత్యనారాయణ కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ కమిటీ సమావేశాలు

*ప్రభాతవార్త ఎలిగేడు*

విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్ర వారం ఎలిగేడు ధూళికట్ట సుల్తానూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశా లలతో పాటు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పేరెంట్ కమిటీ సమావేశాలు నిర్వహించినట్లు ఎంఈఓ నరేంద్ర చారి కాంప్లెక్స్ హెచ్ఎం దేవేందర్రావును తెలిపారు మండల పట్టణ క్లస్టర్ గ్రామాల్లో విద్యా కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసి డ్రాప్ అవుట్ బడిలో చేర్పించే కార్యక్రమం చేపడతామన్నారు ఐదు సంవత్సరాల నుండి బడికి రాని పిల్లలను అక్షరాస్యులను పాఠశాలల డ్రాప్ అవుట్ కాలేజీ డ్రాప్ అవుట్లను గుర్తించి ప్రత్యేక సమావేశాలు అప్లోడ్ చేస్తామన్నారు ఎవరైనా నిరక్ష ్యర్ల చేస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయన్నారు

## వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

*నడిగూడెం, మే 16, ప్రభాతవార్త:*

పరిసరాలలో వేడి ఎక్కువగా ఉన్న కారణంగా సరియైన మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోకుండా ఎండలో అధిక పనుల వలన కలిగే అధిక వేడిని శరీరం తట్టుకోలేనప్పుడు వడదెబ్బ సంభవిస్తుందని , నడిగూడెం పల్లె దావఖా న వైద్యాధికారి డాక్టర్ గార్లపాటి హరి అన్నారు. నడిగూడెం మండల కేంద్రంలోని కూలీలకు వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడికి సంబంధించిన సమస్యల్లో వడదెబ్బ చాలా తీవ్రమైనదన్నారు. వడదెబ్బను నివారించడానికి ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని, అధిక వేడి వాతావరణానికి దూరంగా ఉండాలన్నారు. వడదెబ్బకు గురైనపుడు శరీరాన్ని వేగంగా చల్లబరిచే ప్రయత్నం చేయాలని ఫ్యాను గాలి ధారాళంగా తగలనీయాలని ఓఆర్ఎస్ పాకెట్ను లీటర్ నీళ్లలో కలిపి తాపాలన్నారు. ఎండలో ఎక్కువగా తిరగరాదనీ అవరసమై వెళ్లవలసి వస్తేనెత్తికి గొడుగు , టోపీ రక్షణగా వాడాలన్నారు. వేసవికాలంలో వదులైన నూలు దుస్తులు ధరించాలని అధిక శరీర ఉష్ణోగ్రత, తలనొప్పి, వికారం, వాంతులను వడ దెబ్బ లక్షణాలు గా గుర్తించి వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కృష్ణమూర్తి, శైలజ, రాధా, ఆశ వర్కర్లు లక్షి ్మ, శ్రీ లక్షీ ్మ ,సైదమ్మ, సునీత, పాల్గొన్నారు.

## జాతీయ డెంగ్యూ నివారణ డే



## అవగాహన ర్యాలీ

*మునగాల మే 16 ప్రభాతవార్త*

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రేపాల ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ నివారణ డే సందర్భంగా ప్రజలకు అవగాహణ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఉద్దేశించి డాక్టర్ బి. వినయ్ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ వైరస్ వ్యాధిని హాని కలిగించే ఎడిస్ ఇజాప్టై (టైగర్)దోమ మన ఇంటి పరిసరాలలో చిన్న చిన్న పాత్రలలో స్థావరం ఏర్పాటు చేసుకొని పగటి పూట కుట్టడం జరుగుతుందని తెలిపారు. వారానికి ఒక సారి ఇంటి పరిసరాల్లో లార్వా ( తొక పురుగులు) లేకుండా చేసుకోవాలని ప్రజలను కోరారు. ప్రతి మంగళవారం మరియు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించాలని ఆరోగ్య విస్తరణ అధికారి భాస్కర్ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంల సూపర్ వైజర్ బి జయమ్మ ఏఎన్ఎంలు పద్మ ఆశాలు జ్యోతి




## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

*నడిగూడెం, మే 16, ప్రభాతవార్త:*



స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవాలయానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి శుక్రవారం విరాళం ప్రకటించారు. రాయి కింది వెంకటేష్ గౌడ్, కళ్యాణి దంపతులు రూ.10, 116 ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వందనపు సూర్య

## సిరిపురంలో బడిబాట

*నడిగూడెం, మే 16, ప్రభాతవార్త:*



మండలంలోని సిరిపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాల 2 ఉపాధ్యాయులు శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ చేపట్టారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. మహిళా సమభావన సంఘ ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు బుర్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపుకు సహకరించాలని కోరారు. పాఠశాలలో అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగలక్షి ్మ, శైలజ, పాల్గొన్నారు.

## మండల వాసికి డాక్టరేట్

*నడిగూడెం, మే 16, ప్రభాతవార్త:*




మండలంలోని నాగిరెడ్డి రామచంద్రపురం గ్రామానికి చెందిన అలుగుబెల్లి మోనిక రెడ్డి శుక్రవారం హైదరాబాద్ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో డాక్టరేట్ స్వీకరించారు. డెవలప్మెంట్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ పాలిడి లిపిడ్ నానో ప్రాక్టికల్స్ ఎ మోడ్రన్ ఫార్ములేషన్ అప్రోచ్ ఇన్ డ్రగ్ డెలివరీ సిస్టం అనే అంశంపై మోనిక రెడ్డి పరిశోధన చేశారు. ఆ తర్వాత పరిశోధనకు సంబంధించి విషయాలను డీమ్డ్ యూనివర్సిటీలో అందజేశారు. ఆ తర్వాత ఆమెకుడాక్టరేట్ప్రధానం చేశారు. రిజిస్టార్ రవీందర్, డీన్ శంకరయ్య, గైడు డానియల్, ఆర్ అండ్ డి డీన్ క్రిస్టోఫర్ లు ఆమెకు డాక్టరేట్ అందజేశారు. డాక్టరేట్ అందుకున్న మో నిక రెడ్డిని గ్రామస్తులు, యూనివర్సిటీ అధికారులూ ఆమెను అభినందించారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

*నడిగూడెం, మే 16, ప్రభాతవార్త:*

పదవ తరగతిలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు 202526 విద్యా సంవత్సరంలో కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ విద్యను అభ్యసించేందుకు ఎప్ సెట్ లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి దయానందరాణి తెలిపారు. ఎప్ సెట్ లో ప్రవేశానికి ఈనెల 31 లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టి, బీసీ, పిహెచ్సి, మైనార్టీ విద్యార్థులు వెబ్సైట్లో సంబంధిత ధ్రువపత్రాలతో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 400 పైన మార్కులు సాధించిన విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. ఈనెల 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందన్నారు. జూన్ 5న ఎంపిక చేస్తారన్నారు. ఎంపికైన విద్యార్థుల ధృవ పత్రాలను జూన్ 10న పరిశీలించి ఆయా కళాశాలల కేటాయించనున్నట్లు తెలిపారు. ఎస్సీ కులానికి చెందిన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య ఉపకార వేతనాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. అంబేద్కర్ విదేశీ విద్యానిధి పథకం కింద అందించనున్నట్లు తెలిపారు. ఈనెల 19 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువు అని అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# సమ్మర్ క్యాంపులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలి

*భువనగిరి రూరల్ మే 16 ప్రభాతవార్త*

:పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఫ్రీ క్రికెట్ సమ్మర్ క్యాంప్ కు శుక్రవారం ఉమ్మడి నల్గొండ జిల్లా సెక్రటరీ ఆమీన్ బాబా ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమ్మర్ క్రికెట్ క్యాంపులో పాల్గొంటున్న క్రికెట్ క్రీడాకారులకు క్రీడ పైన అవగాహన కల్పించారు. ఈ క్యాంపులో బాగా రాణించినటువంటి క్రీడాకారులను ఎంపిక చేసి జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో అవకాశం కల్పిస్తామని తెలియజేశారు. అనంతరం ఈ క్యాంపు క్రికెట్ ఆట సామాగ్రిని భువనగిరి క్రికెట్ కోచ్ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్,



ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ గంగాభవాని, డిస్టిక్ ఇంచార్జ్ రావుల సతీష్, ఆబోతుల కేతన్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.




## 19న పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహావిష్కరణ

*భువనగిరి రూరల్ మే 16 ప్రభాతవార్త*



:మహా మనిషి దక్షి ణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమం మే 19న భువనగిరి సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ తెలిపారు. విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా కామ్రేడ్ పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, మాజీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతా రాములుగా హాజరవుతున్నట్లు తెలిపారు. విప్లవ ఉద్యమంలో అసువులు బాసిన త్యాగదనుల స్మరించుకుందాం వారి ఆశయాలను ఎర్రజెండా నీడలో మహాప్రస్థానం కొనసాగిద్దాం. ఈ నేపథ్యంలోనే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల కుటుంబాల ఉద్యమంలో కాంగ్రెస్ మతోన్మాద శత్రువు మూకల చేతిలో హత్యకు గురైన వీర యోధుల కుటుంబాల ఆశయాలకు అనుగుణంగా పనిచేద్దామని ప్రతిజ్ఞ చేద్దాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు శాఖ కార్యదర్శి బండి రవి, పట్టణ నాయకులు పర్వత్ బాలకృష్ణ, చిలుకూరి రామచంద్రారెడ్డి తల్లి సుశీల పాల్గొన్నారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో ధర్నా

*ఆత్మకూరు(ఎం) మే 16 ప్రభాత వార్త:*



మండలంలోని లింగరాజు పల్లి గ్రామంలో ఐకెపి సెంటర్లో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు పెద్ద ఎత్తున రాస్తారోకో నిర్వహించారు. శుక్రవారం భువనగిరి మోత్కూర్ ప్రధాన రహదారిపై ఐకెపి సెంటర్లో రైతులు పండించిన ధాన్యాని కొనుగోలు చేయలని బీఆర్ఎస్, బిజెపి పార్టీల మండల నాయకుల సంఘీభావంతో భారీ ఎత్తున మెయిన్ రోడ్డుపై రాస్తారోకో ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ సుందరీమణుల అందాల పోటీలు నిర్వహించి మన తెలంగాణ ఆడపడుచులతో వారి కాళ్ల కడిగించిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల కన్నీళ్లు తుడిచే సమయం దొరకడం లేదన్నారు. అందాల భామల పోటీలు కావాలా? అన్నదాతలు కావాలా? అని ఈ సందర్భంగా ధ్వజమెత్తారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులకు సాగునీరు ఇవ్వడానికి చేతకాదని, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి చాతకాదని, ఈ చేతకాని ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని అన్నారు. వెంటనే రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి, కోరే బిక్షపతి, గడ్డం దశరథ గౌడ్, నాతి రాజు గౌడ్, బిజెపి నాయకులు గజరాజు కాశీనాథ్, తడిసిన మల్లారెడ్డి, బొబ్బలి ఇంద్రారెడ్డి, పైళ్ల ప్రశాంత్, రాగటి మత్యగిరి, రైతులు ఎర్ర నర్సిరెడ్డి, కావటి స్వామి, కావటి నాగరాజు, దుర్గం మల్లేష్, ఎర్ర సోమిరెడ్డి, ఎడ్ల యాకుబ్ రెడ్డి, ఆంబోజు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*అడ్డగూడూరు, మే 16, ప్రభాత వార్త:*

మండలంలోని జానకీపురం గ్రామంలో మాజీ సర్పంచ్ కొప్పుల మోహన్ రెడ్డి సతీమణి సుజాత, చౌల్లరామారంలో బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు తోట నవీన్ తండ్రి కృష్ణయ్య ఇటీవల మరణించడంతో మాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్ శుక్రవారం మృతుల చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించారు.క్రిష్టయ్య కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ అంజయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ మహేంద్రనాథ్, సింగిల్ విండో డైరెక్టర్ నర్సిరెడ్డి, నాయకులు పాలబిందెల వెంకన్న, గోడిశాల సోమరాములు, మెట్టు భాస్కర్ రెడ్డి, తోట కృష్ణారెడ్డి, మందుల కిరణ్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, విత్తనాలు ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలి

*హాలియా, ప్రభాతవార్త, మే 16:*

పురుగుమందులు, ఎరువులు, విత్తనాలు ఎంఆర్పి ధరలకు మాత్రమే విక్రయించాలని లేకపోతే సంబంధిత డీలర్ మీద కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి పి. శ్రావణ్ కుమార్ అన్నారు. శుక్రవారం అనుముల మండలంలో పలు ఎరువులు, విత్తనాలు మరియు పురుగుమందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్స్ యొక్క దుకాణాల స్టాక్ బోర్డ, ధరల పట్టి లైసెన్సులను పరిశీలించి విత్తనాల అమ్మకానికి సంబంధించి విత్తనాలు ఏ కంపెనీకి సంబంధంచినవో ఆ కంపెనీ యొక్క సోర్స్ సర్టిఫికెట్, లాట్ నెంబర్లను పరిశీలించారు. ఎరువులకు సంబంధించి దుకాణాలలో ఉన్నటువంటి ఎరువుల యొక్క ఫిజికల్ స్టాఫ్ ను మరియు బుక్కు బ్యాలెన్స్ను తనిఖీ చేసి పురుగుమందులు విత్తనాలు ఎరువులకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లు , బిల్ బుక్స్ ,



ఇన్వాయిస్ , ప్రోడక్ట్ కి సంబంధించిన సోర్స్ ఆఫ్ సప్లై లను తనిఖీ చేశారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఏ కంపెనీకి సంబంధంచినవి దుకాణాలలో అమ్ముతున్నారో తప్పనిసరిగా ఆ కంపెనీ యొక్క లైసెన్స్ దుకాణాలలో ఉండాలని సూచించారు. షాపు గాని గోడౌన్ గాని మార్చినప్పుడు దాని యొక్క డోర్ నెంబర్స్ ను లైసెన్స్ నందు పొందుపార్చుకోవలని సూచించడం జరిగింది.

## నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

*భువనగిరి రూరల్ మే 16 ప్రభాతవార్త*

:ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు పాఠశాలల ప్రారంభోత్సవానికి ముందే బస్సుల ఫిట్నెస్ లు, రెన్యువల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ లు పూర్తి చేసుకోవాలని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి తెలిపారు. శుక్రవారం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో జిల్లా కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సాయి కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలల యజమానులు బస్సుల యొక్క ఫిట్నెస్ చేయించుకోవాలని, బస్సు డ్రైవర్లు పాటించవలసిన నిబంధనలపై అవగాహన కల్పించారు. యాజమాన్యాలు డ్రైవర్ల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంవిఐ లు ఆనంద్ శ్యాంప్రసాద్, ఇబ్రహీం, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికత భావనల ద్వారా ఆరోగ్యమైన సమాజం ఏర్పడుతుంది

*నాగార్జునసాగర్ మే 16 ప్రభాతవార్త*

రోజు రోజుకు సమాజంలో హింసా, ద్వేషం, ఈర్ష, అసూయ పెరిగిపోతున్నాయని భక్తి భావం తగ్గిపోవడంతో ఇలాంటి వాటికి అవకాశం కలుగుతుంది అన్నారు. ఆధ్యాత్మిక భావన తో జీవించడం వలన మానసిక ప్రశాంతత ఏర్పడి ఆరోగ్యకరమైన సమాజం ఏర్పడుతుందని టీటీడీ ఆధ్యాత్మిక వక్త మారం శ్రీనివాస్ అన్నారు. గత నాలుగు రోజులుగా పైలాన్ కాలనీ గీతా మందిరంలో టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో ప్రవచనాలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీనివాస్ ఆధ్యాత్మిక ఉపన్యాసాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త రామకృష్ణ, ఆధ్యాత్మిక సారథులు కుకుడాల మల్లికార్జున రావు, యాదయ్య, మాదిరే రాములు చేతన్ తదితరుల ఆధ్వర్యంలో శ్రీనివాసును శాలువాతో ఘనంగా సత్కరించారు. మల్లికార్జునరావు, రాములు మాట్లాడుతూ టిటిడి ఆధ్వర్యంలో పట్టణ,గ్రామ ప్రాంతాలలో ధార్మిక కార్యక్రమాలతో ప్రజలలో ఆధ్యాత్మికభావనలునింపడం అభిన శ్యామ్, శంకర్, సోమయ్య నాగమణి, భవాని, అరుణ, శ్రీ లక్షి ్మ, గగన తదితరులు పాల్గొన్నారు.



## అవసరం మేరకు ఎరువులను వాడాలి

*హాలియా, ప్రభాతవార్త, మే 16:*

నేలను పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగానే అవసరం మేరకు ఎరువులు వాడాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ రమ్య తెలిపారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేటలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అన్నదాతల అవగాహన కార్యక్రమాన్ని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వ్యవసాయ పాలిటెక్నిక్ కంప సాగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బృందం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తక్కువ యూరియా వాడి సాగు ఖర్చును తగ్గించాలని, అవసరం మేరకు రసాయలను వినియోగం ద్వారా నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చని రసీదులను భద్రపరిచి కష్టకాలంలో నష్టపరిహారాన్ని పొందవచ్చని అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాలను వాడాలని ఆరుతడి పంటలు వేసుకోవాలని వేప గింజల కాషాయం తయారీ వాడకం గురించి వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాధికారి సరిత, వ్యవసాయ విస్తరణ అధికారి నాగయ్య, యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్రం

-ఉగ్రవాదాన్ని అణచివేయాలి

- దేశ సమగ్రత, ఆంతరంగిక భద్రత విషయంలో ట్రంప్ జోక్యం సరికాదు

- బీజేపీ తీసుకొచ్చిన లేబర్ కోడ్ చట్టాలను ఉపసంహరించుకోవాలి

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





చిట్యాల రూరల్, మే 16, ప్రభాతవార్త

:నిత్యావసర సరుకులు, పెట్రోలు, డీజిల్, గ్యాస్‌ల ధరలను రోజు రోజుకు పెంచుతూ సామాన్యులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం భారం మోపుతూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలభిస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి, శాసనమండలి సభ్యుడు(ఎమ్మెల్సీ) నెల్లికంటి సత్యం పేర్కొన్నారు. అఖండ భారతదేశాన్ని విచ్చిన్నం చేయాలనే విదేశీ కుట్రలను, ఉగ్రవాదాన్ని అణచివేయాలని అన్నారు. చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలోని జేఎస్ కే. ఫంక్షన్ హాలు (దివంగత కామ్రేడ్ గోపగోని నరసింహ ప్రాంగణం) లో శుక్రవారం నిర్వహించిన సీపీఐ చిట్యాల మండల 7వ మహాసభకు ఆయన జిల్లా సహాయకార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు కురుమిద్దె శ్రీనివాస్ లతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై అరుణ పతాకాన్ని ఎగరవేసి మహాసభను ప్రారంభించి మాట్లాడారు. దేశ సమగ్రత, అంతరంగిక భద్రత విషయంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ జోక్యం చేసుకోవడం సరైంది కాదని విమర్శించారు.

టెర్రరిజం పేరుతో భారతదేశాన్ని ఇబ్బందుల పాలు చేసే చర్యలను యావత్ దేశ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. లాభాల బాటలో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను, ఆస్తులను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేసేందుకు మోదీ సర్కారు కంకణం కట్టుకొన్నదని ఆరోపించారు. పంజాబ్ రైతులు హర్యానా సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా కార్మిక చట్టాలను మార్పులు చేస్తూ ప్రజా హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను మార్పులు చేస్తూ కార్పొరేట్ వర్గాలకు వత్తాసు పలుకుతున్న నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మికులు జులై 9న సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.

ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంకు సాగునీరు అందించే బ్రాహ్మణవెల్లంల ఉదయ సముద్రం ప్రాజెక్ట్, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాల్వల పనులను వెంటనే పూర్తి చేయాలని, బస్వాపురం రిజర్వాయర్ ప్రాజెక్టు పెండింగ్ పనులను పూర్తిచేసి చిట్యాల ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. ఆరుకాలం కష్టపడి రైతు పండించిన ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిబంధనల పేరుతో ఇబ్బందులకు గురి చేయడం సబబు కాదన్నారు. జాతీయ రహదారి వెంట ఉన్న గ్రామాల్లో ప్రతి పబ్లిక్ అండర్ పాస్ (పీయూపీ) వంతెనలున్న చోట మరో వెహికల్ అండర్ పాస్ (వీయూపీ) వంతెనల నిర్మాణం చేపట్టాలని, జాతీయ రహదారి పనులు, సర్వీస్ రోడ్డు పనులను త్వరితరగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కురుమిద్దె శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటులో కీలక భూమిక పోషించిన కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో మంది కళాకారులు జీవనోపాధిలేక ఇబ్బందులు పడుతున్నారని, అర్హులైన పేద కళాకారులకు పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఆపార్టీ మండల సహాయ కార్యదర్శి జిల్లా సత్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బొడిగె సైదులు, సీపీఐ మండల కార్యదర్శి ఎండీ అక్బర్ నాయకులు జిల్లా యాదయ్య, ఎస్ కే షరీఫ్, సీమ అంజయ్య, కేతరాజు అంజయ్య, దేశగాని బాలరాజు, గుండాల సత్తయ్య, జిల్లా లక్ష్మయ్య, దేవేందర్, గోపగోని శేఖర్, బొడిగె బక్కశెట్టి, పానుగుళ్ల శివ, నర్రా శేఖర్ రెడ్డి, దూదిగాని మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇళ్లను తక్షణమే పూర్తి చేసి పేదలకు ఇవ్వాలి

## కత్తుల లింగస్వామి

చిట్యాల రూరల్, మే 16, ప్రభాతవార్త

:గుండ్రాంపల్లిలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను తక్షణమే పూర్తి చేసి పేదలకు ఇవ్వాలని సీపీఐ(ఎం) చిట్యాల మండల సహాయ కార్యదర్శి కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన సీపీఐ (ఎం) గ్రామశాఖ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.. గత ఏడేళ్ల క్రితం రూ. 286.24 లక్షలతో నాటి ప్రభుత్వం 56 ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినా, పూర్తి చేసి పేదలకు పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయించి, పేదలకు పంపిణీ చేసేలా అధికారులను ఆదేశించాలని కోరారు.



అదేవిధంగా జాతీయ రహదారి 65 విస్తరణలో భాగంగా సుమారు 15ఏళ్ల క్రితం కోల్పోయిన మురుగు కాల్వల నిర్మాణాలు పునఃనిర్మాణం చేపట్టక నిరక్ష్యంగా వ్యవహరించడంతో నిత్యం నివాసాల నుండి వచ్చే వ్యర్థాలతో పాటు, చిన్నపాటి వర్షానికే నీరు నిలిచి దోమలు, దుర్గంధం వెలదజల్లడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు, అనారోగ్యం సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈవిషయాన్ని గతేడాది జులై 8న గ్రామానికి వచ్చిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి సీపీఎం పక్షాన వినతిపత్రం అందజేయగా.. సానుకూలంగా స్పందించిన మంత్రి కాల్వల నిర్మాణాలు చేపడతామని హామీ ఇచ్చారు. నెలలు గడుస్తున్నా మురుగు సమస్యకు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా మంత్రి వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సీవరేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ గ్రామశాఖ కార్యదర్శి కత్తుల యాదయ్య, సీనియర్ నాయకులు జోగు లక్ష్మయ్య, రెడపాక మల్లయ్య, కూరాకుల అంజయ్య, పిన్నింటి నారాయణరెడ్డి, రత్నం యాదయ్య, మంచాల వెంకటేష్, జెట్ట లింగస్వామి, సర్గాల మల్లేష్, యాదగిరి, బుస్సు లింగస్వామి, బుస్సు సత్యనారాయణ, ఎండీ మైదీన్, అన్నెబోయిన కృష్ణ, బడే హరికృష్ణ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మీడియా ప్రతినిధుల సమావేశం..

ప్రభాతవార్త నకిరేకల్ మే 16

ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సమావేశం ఈనెల 19 నకిరేకల్ పట్టణంలో నిర్వహించనున్నారు, ఉదయం 10 గంటలకు నియోజవర్గంలోని మండలాల నుంచి మీడియా ప్రతినిధులూ శకుంతల ఫంక్షన్ హాల్ కి రావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టి డబ్ల్యూజే నాయకులు విజ్ఞప్తి చేశారు, ఈ సమావేశానికి టి డబ్ల్యూజే ఐజేయు జిల్లా రాష్ట్ర నాయకులు హాజరుకానున్నట్లుతెలిపారు,







## తిరంగా యాత్రను విజయవంతం చేయాలి

చిట్యాల, మే 16, ప్రభాతవార్త



ఆపరేషన్ సింధూరం విజయ నేపథ్యంలో బిజెపి పార్టీ నిర్వహిస్తున్న తిరంగా యాత్రను విజయవంతం చేయాలని పార్టీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ పిలుపునిచ్చారు. త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా, మన ఐక్యత చాటడానికి నేడు సాయంత్రం 5 గంటలకు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ వద్ద తిరంగా యాత్రను చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సైనికం పోరాట పట్టిమను కీర్తిస్తూ, దేశంపై ప్రేమను చాటుతూ ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శ్రీవేణి మృతి పట్ల సంతాపం

చిట్యాల, మే 16, ప్రభాతవార్త



చిట్యాల పట్టణ ఐద్వా మాజీ అధ్యక్షురాలు శ్రీవేణి మృతి పట్ల ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జిట్టా సరోజ సంతాపం వ్యక్తం చేశారు. శ్రీవేణి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో హైదరాబాదులోని ఒక ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందారు. ఆమె మృతి ఐద్వా సంఘానికి తీరనిలోటని అన్నారు. ఆమె అంత్యక్రియలు శనివారం చిట్యాల పట్టణంలో జరుగుతాయని తెలిపారు.

## అనారోగ్యంతో వ్యక్తి మృతి



నకిరేకల్ .ప్రభాతవార్త .మే 16

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వ వార్డుకు చెందిన చౌగోని సుజాతవేణుల కుమారుడు చౌగోని ఆది అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి మనోధైర్యాన్ని చెప్పి ఆది మృతదేహానికి నివాళులర్పించిన నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితశ్రీనివాస్ గౌడ్ మరియు కౌన్సిలర్ చౌగోని రాములమ్మ సైదులు మరియు గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్ మరియు ఉపాధ్యక్షులు చౌగోని వెంకన్న గౌడ్ కార్యవర్గ సభ్యులు చౌగోని నాగయ్య గౌడ్ , తండు వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శేఖర్ కు మాతృవియోగం

కట్టంగూర్, మే 16, ప్రభాతవార్త



కట్టంగూర్‌కు చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ముక్కాముల శేఖర్ యాదవ్ మాతృమూర్తి గంగమ్మ శుక్రవారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు. గంగమ్మ గురువారం రాత్రి ఆకస్మికంగా అస్వస్థతకు గురికావడంతో నల్లగొండ పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ తెల్లవారు జామున మృతి చెందారు. మృతిరాలు గంగమ్మకు భర్త లచ్చయ్యతో పాటు నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె భర్త టిపిసిసి డెలిగేట్,మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, చిన్న కుమారుడు శేఖర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పనిచేస్తున్నారు. మరో కుమారుడు రమేష్ విదేశాల్లో ఉండటంతో అంత్యక్రియలను ఆదివారం నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు వెల్లడించారు. మృతదేహాన్ని వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

# నల్గొండ జిల్లాలో గత రబీతో పోలిస్తే ఈ రబీలో 160 శాతం ధాన్యాన్ని కొనుగోలు

*నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త మే 16*

శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాడ ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి హైదరాబాద్నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో రబీ ధాన్యం సేకరణ పనిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లాలో ధాన్యం సేకరణ వివరాలను జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ జిల్లాలో ఈ రబీలో 5 లక్షల 57 వేల మెట్రిక్ టన్ను ధాన్యం వస్తుందని అంచనా వేయడం జరిగిందని, ఇప్పటివరకు 70 నుండి 80!! ధాన్యాన్నీ కొనుగోలు చేశామని ,సుమారు 5 లక్షల 14 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించినట్లు తెలియజేశారు. మరో 22,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉందని చెప్పారు. గత సంవత్సరం ఇదే సమయానికి రబీలో 3 లక్షల 3498 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయగా, ఈ సంవత్సరం ఇప్పటివరకు 5 లక్షల 14 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం 160 శాతం ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు, టార్పాలిన్ల సమస్యలు లేవని, మొదట్లో రైతులు ధాన్యాన్ని తూర్పారబట్టకుండా తీసుకురావడం వల్ల సమస్య ఉండేదని, ఇప్పుడు ఎలాంటి సమస్యలు లేవని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లు , అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు . రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ దాన్యం సేకరణను జిల్లా



అధికారులు సీరియస్ గా తీసుకోవాలని, 40 కేజీల బ్యాగు తక్కువగా వస్తున్నదని ఆరోపణలు ఉన్న దృష్ట్యా ఈ అంశంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ట్రాన్స్పోర్ట్ సమస్యలు లేకుండా ట్రాన్స్పోర్ట్ శాఖ తరఫున తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ ధాన్యం సేకరణకు సంబంధించి పత్రికలలో వ్యతిరేక వార్తలు వచ్చినప్పుడు తక్షణమే స్పందించి వివరణలు ఇవ్వాలని తెలిపారు. ఇన్చార్జి రెవెన్యూ అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, మార్కెటింగ్ శాఖ ఏ డి ఛాయదేవి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు




## నూతన వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి

*పెద్దవూర మే 16 ప్రభాతవార్త*



మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన బాణాల అశ్విని రామకృష్ణారెడ్డి ఆహ్వానం మేరకు మల్లిఖార్జున ఫంక్షన్ హాల్ నందు ముఖ్యఅతిథిగా హాజరై బ్రహ్మ నంద రెడ్డిశివపార్వతిలను బుసి రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆశీర్వదించారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, చింతపల్లి మాజీ సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, ఉప సర్పంచ్ మట్టపల్లి ప్రదీప్ రెడ్డి, కర్నాటి వినోద్ రెడ్డి, కంచర్ల నారాయణ రెడ్డి, సుంకిరెడ్డి నారాయణ రెడ్డి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కంచర్ల రంజిత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, గజ్జల శివారెడ్డి, చామల మధుసూదన్ రెడ్డి, ఇస్రం లింగస్వామి, పోలోజు రమేష్ చారి, పాశం శ్రీనివాస రెడ్డి, ఇస్రం ప్రశాంత్, సుబ్బారెడ్డి, గణేష్, చామల మధుసూదన్ రెడ్డి, చింతపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్

## అనుమానిత వ్యక్తుల సమాచారం సమీప పోలీస్ స్టేషన్ కు అందించాలి

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త మే 16*

నల్లగొండ వన్ టౌన్ పరిధిలో గల మాన్యంచెల్కా లో ఈ రోజు తెల్లవారు జామున 1 డీఎస్పీ,8 మంది సీఐలు 24 యస్.ఐలు మొత్తం కలిపి 320 మంది పోలీస్ సిబ్బంది, ఒక్క డాగ్, నార్కోటిక్ డాగ్ తో దాదాపు 500 ఇళ్లల్లో సోదాలు చేయగా, సరియైన పత్రాలు లేని 165 వాహనాలు, నాలుగు ఆటోలు, గంజా చాక్లెట్స్, రెండు హుక్కా పార్ట్, ఒక ఎయిర్ గన్ సీజ్ చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎక్కువగా జార్ఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు చెందిన 150 అనుమానితులను గుర్తించడం జరిగిందని తెలిపారు. అలాగే నలుగురు రౌడీ షీటర్స్ అదుపులో తీసుకోగా వీరిలో ఒకరి వద్ద నుండి ఎయిర్ గన్ స్వాధీనం చేసుకోవడం జరిగిందనీ అన్నారు. మొత్తం 30 మందిని గాంజా టెస్ట్ నిర్వహించగా 8 మంది సేవించినట్టు టెస్టులో రిపోర్ట్స్ రావడం జరిగిందని, వీరు ఎక్కడి నుంచి కొనుగోలు చేసి సేవించారనే దానిపైన విచారణ జరుపుతున్నామని అన్నారు. ముఖ్యంగా కమ్యూనిటి కాంటాక్టులో భాగంగా పట్టణంలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. కాలనీల్లో, ఇంటి ప్రదేశాల్లో అనుమానితంగా ఎవరైనా కనబడితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వాలని కోరారు. కొత్తగా ఇండ్లకు కిరాయిలకు వచ్చే



వారి పూర్తి వివరాలు తెలుసుకున్నాకే ఆద్దెలకు ఇవ్వాలని సూచించారు. నేరరహిత పట్టణంగా తీర్చి దిద్దడంతోపాటు ప్రజలకు శాంతిభద్రతలు కల్పించాలని గంజాయి తదితర మాదకద్రవాలను నిలువరించడం కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో గంజాయిని ఆరికట్టడం కోసం మూడు దశల్లో కార్యాక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎక్కడైన గంజాయి సేవిస్తున్నట్లు, విక్రయించినట్లు, కానీ రవాణా చేస్తున్నట్లు కానీ తెలిస్తే డయల్ 100 లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. తప్పుడు డాక్యుమెంట్లతో ఉన్నవారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. జిల్లాలో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా, నేర నియంత్రణకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి, సీఐలు రాజశేఖర్ రెడ్డి, రాఘవరావు, ఆదిరెడ్డి, కొండల్ రెడ్డి, నాగరాజు, రాజశేకర్, సీఐ మహాలక్ష్మయ్య, కరుణాకర్ ఎస్ఐలు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ మునిసిపాలిటీలో త్రాగునీరు వృధా అవుతున్నాయి

*నాగార్జునసాగర్ ప్రభాతవార్త మే 16*



పైలాన్, నాగార్జున సాగర్ జలాశయం నుండి పైలాన్ ప్రజలకు తాగు నీరు కొరకు రా వాటర్ ను మోటార్స్ ద్వారా పంపింగ్ చేసి శుద్ధి చేసిన నీటిని ట్యాంక్ కు పంపిస్తారు. ట్యాంక్ ఓవర్ ఫ్లో అయి శుద్ధి చేసిన నీరు దాదాపు 4 గంటలు పై వీడియోలో ఉన్నది. ఇది పైలాన్ లోని 420 రోడ్డు పై నీరు నిరంతరం గా ప్రవహిస్తోంది దీని వలన శుద్ధి చేసిన నీరు వృధా తోపాటు రోడ్డు కూడా గుంతల మయంగా మారింది. ఇది ఇరిగేషన్ శాఖ వారి నిరక్ష్యం. నెలలో 25 రోజులు ఇదే తంతు. ఇట్టి నీరు తో దాదాపు 50 ఎకరాల పంట పండిచవచ్చు.

# మానసిక ఒత్తిడిని ఎదుర్కొనే నైపుణ్యాలపై జిల్లా పోలీస్ సిబ్బందికి అవగాహన శిబిరం

*నల్గొండ .ప్రతినిధి .ప్రభాతవార్త మే 16*



శుక్రవారం కలెక్టరేట్ ఉదయాదిత్య భవనంలో ప్రఖ్యాత మానసిక నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూవృత్తిపరంగా అత్యధిక ఒత్తిడి ఎదుర్కొనే రంగాలలో ఒకటి పోలీస్ శాఖ. ప్రజల రక్షణలో 24౭ విధులు నిర్వహించే పోలీసులు, నిత్యం ఒత్తిడులు, ప్రమాదాలు, సామాజిక ఒత్తిడి, కుటుంబాలకు దూరంగా గడపడం వంటి అనేక మానసిక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. దీని ప్రభావంగా డిప్రెషన్, ఆత్మహత్యా భావనలు వంటి మానసిక సమస్యలు వారికి ఎదురవుతున్నాయి వాటి నివారణ గురించి, వారి మానసిక ఆరోగ్యం కాపాడటం అనేది తక్షణ అవశ్యకతగా గుర్తించి రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఉదయదిత్యా భవనంలో ప్రఖ్యాత మానసిక నిపుణులు డాక్టర్ అశోక్ కుమార్ చే మానసిక ఆరోగ్య అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమ లో జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ , జిల్లా పోలీస్ అదికారులు ,సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మానసిక నిపుణుడు డాక్టర్ అశోక్ కుమార్ పోలీసు అధికారులు,సిబ్బంది ఎదుర్కొంటున్న వివిధ మానసిక ఒత్తిడుల పై సమగ్ర అవగాహన ఇచ్చారు. ముఖ్యంగా, నిరంతర ఒత్తిడిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎలాంటి మానసిక సమస్యలు ఎదురవుతాయో, వాటిని ఎలా గుర్తించాలో, మరియు వాటిని పరిష్కరించుకునే మార్గాల, ఒత్తిడి నిర్వహణ, మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం పెంపు, మరియు కుటుంబ, వ్యక్తిగత జీవితానికి సమతుల్యత, ఫైన్షియల్ మేనేజ్మెంట్ వంటి పలు అంశాల పై అవగాహన, పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ .... ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రతి మనిషికి ఉద్యోగం అనేది చాలా ముఖ్యమని అన్నారు. అన్ని ఉద్యోగాలలో పోలీసు ఉద్యోగం బాధ్యతాయుతమైన ఉద్యోగం ఈలాంటి పరిస్థితుల్లో అనేక సమస్యలు ఎదురవుతాయని వాటిని పరిష్కారం దిశగా ఆలోచించాలి తప్ప మానసిక వేదనకు గురికాకూడదు అని అన్నారు. సమస్య గురించి కుటుంబ సభ్యులతో, స్నేహితులతో గాని బంధువులకు తెలుపడం వల్ల అట్టి సమస్యకు పరిష్కారం దొరికే అవకాశం ఉంటుందని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో క్షేత్రస్థాయిలో పని చేసే పోలీస్ సిబ్బందికి మంచి గుర్తింపు లభిస్తుంది ఒక్కో సమయంలో సమస్యలు ఎదురవుతాయని అన్నారు. అలాంటి సమయంలో వత్తిడికి గురి కాకుండా వత్తిడిని అధికమించి ముందుకు సాగాలని అన్నారు. ఎలాంటి సమస్యవచ్చిన దానికి పరిష్కారం ఉంటుందని, సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. సమస్య వస్తే పరిష్కారం దిశగా ఆలోచించాలి తప్ప మానసిక వేదనకు గురి కాకూడదనీ అన్నారు. ఈ యొక్క కార్యక్రమ లో అడిషనల్ ఎస్పి రమేష్, ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాస్, రిజర్వ ఇన్స్పెక్టర్ లు సంతోష్, సూరప్ప నాయుడు, శ్రీనివాస్, ఎస్.ఐ లు, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పశువైద్యశాలకు తాళం,పరేషాన్‌లో రైతులు

- కంటికి కానరాని వైద్యుడు.కడతేరుతున్న మూగజీవాలు
- పర్యవేక్షణలేదు.. పరిస్థితిలో మార్పు రాదు..
- ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్ చేస్తున్న రైతులు

చింతపల్లి,16మే,ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంతాలలో రైతులు వ్యవసాయంతో పాటు పశుపోషణకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తారనే విషయం అందరికీ తెలిసిందే.అందుకే ప్రభుత్వాలు పల్లెల్లో పశువుల ఆరోగ్య భద్రత కోసం పశువుల వైద్యశాలలు ఏర్పాటు చేసి,పశువులను వ్యాధులబారినుండి రక్షించే వసతులు కల్పించింది.పశువైద్యులు,సిబ్బంది కూడా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పశువులకు ఆరోగ్యపరమైన చికిత్సలు చేస్తూ వాటిని రోగాలబారినుండి కాపాడుతారు.కనీ నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలోని పశువైద్యశాల పరిస్థితి మాత్రం మిగతావాటికి భిన్నంగా ఉంది.పశువులకు ఏదైనా అనారోగ్యం





వచ్చినప్పుడు వాటిని పశువైద్యశాలకు తీసుకువస్తే వైద్యశాలకు తాళంవేసి ఉంటుందని,దీంతో సరైన సమయానికి వైద్యం అందక పశువులు,మేకలు,గొర్రెలు మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు.ఇంతకీ ఈ పశువైద్యశాలకు వైద్యుడు లేడా అంటే అదేమీ లేదు.వైద్యుడు ఉన్నాడు,కానీ కంటికి కనిపించడు,ఎప్పుడు వస్తాడో,ఎప్పుడు పోతాడో ఎవ్వరికీ తెలియదు.మూగజీవాలేకదా చచ్చినా ప్రశ్నించేవారెవరనే ధీమాతో పశువైద్యుడు ఉన్నట్లు బాధిత పశువుల రైతులు ఆగ్రహంన వ్యక్తం చేస్తున్నారు.మండల కేంద్రంలో ఉన్న పశువైద్యశాల పరిస్థితి ఇలా ఉందంటే ఇక గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రుల పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోవచ్చు.ఇదంతా అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడ పని చేసే డాక్టర్ ఆడింది ఆట,పాడింది పాటగా మారిందని,అందుకే మూగజీవాలు సరైన వైద్యం అందక రోగాలబారినపడి మరణిస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండ పోయాడని వాపోతున్నారు.పొరపాటున ఎప్పుడైనా డాక్టర్ కనిపిస్తే గొర్రెలు,ఆవులు,గేదెలు,సేద్యం చేసే ఎద్దులు వైద్యం కోసం ఆసుపత్రికి తీసుకొచ్చినా మందులు లేవని,వైద్యం అందాలంటే ప్రైవేట్ మెడికల్ షాపులలో మందులు తీసుకొస్తే తప్ప వైద్యం చేయలేనని చెప్పడంతో చేసేదేమీలేక,ప్రైవేట్ మెడికల్ షాపులలో మందులు తెచ్చుకుంటే తూతూ మంత్రంగా వైద్యం చేస్తారని,అంతమాత్రం దానికి వైద్యశాల ఎందుకు, అందులో వేలవేలకు జీతాలు ఇచ్చి డాక్టర్లు ఎందుకని రైతులు మండి పడుతున్నారు.అంగట్లో అన్నీ ఉన్నా,అల్లుడినోట్లో శని ఉన్నట్లుగా ఆసుపత్రి ఉన్నా,అందులో డాక్టర్ ఉన్నా మందులు లేకపోవడంతో పశువులకు సరైనవైద్యం అందక,మూగజీవాలు మృత్యువాత పడుతుండటంతో ఆర్థికంగా నష్టపోతున్నామని అంటున్నారు.సాధారణ జబ్బులకు అరకొరవరగా మందులు ఉండగా,పెద్ద రోగాలు వస్తే ఇక అంతే సంగతులని, ఆసుపత్రుల్లో సౌకర్యాలు కూడా నామమాత్రమేనని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.అయితే మండల కేంద్రంలో ఇష్టానుసారంగా వెటర్నరీ డాక్టర్ విధులు నిర్వహిస్తున్నట్లు పలువురు రైతులు వార్త దృష్టికి తీసుకురాగా,పరిశీలించడానికి శుక్రవారం వార్త ప్రతినిధి ఆసుపత్రి దగ్గరకు వెళ్లగా,ఉదయం 9గంటలనుండి 4గంటలవరకు పశువైద్య సేవలు అందించాల్సిన ఆసుపత్రికి మద్యాహ్నాం ఒంటిగంటవరకు వేసిన తాళం తీయకపోవడంతో,ఈ దృశ్యాన్ని వార్త కెమెరాలో క్లిక్‌మనిపించింది.దీంతో రైతుల ఆరోపణలో నిజం ఉందని,ఇప్పటికైనా సంబందిత జిల్లా ఉన్నతాధికారులు స్పందించి,పశువైద్యసేవలు సక్రమంగా అందేలా,అన్నిరకాల మందులు అందుబాటులో ఉండేలా



చ ే వా న ే వా ్త , ఇష్టానుసారంగావిధులు నిర్వహిస్తున్న వైద్యునిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**మండల పశువైద్యాధికారి భానుకిరణ్ వివరణ:**

నాగర్‌కర్నూల్ జిల్లా నుండి డిప్యూటేషన్‌పై చింతపల్లి మండలానికి రావడం జరిగింది. వైద్యశాలలో అటెండర్,వెటర్నరీ అసిస్టెంటత్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.సిబ్బంది లేక ఒక్కడినే ఫీల్డ్ మీద మాల్ పట్టణ కేంద్రంలో చెక్‌పోస్టు డ్యూటీ చేసుకోవాల్సిన పరిస్థితి.ఈ రోజు ఎస్‌టివో ఆఫీస్‌కు నాంపల్లికి వెళ్లడం జరిగింది.సిబ్బంది లేరనే విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం.త్వరలోనే సిబ్బందిని ఏర్పాటు చేస్తామని అన్నారు.మందుల కొరత ఉంది.ఆ సమస్యను పరిష్కరిస్తాం అని చెప్పడం గమనార్హం.

# రూ.30 లక్షలతో టాస్క్ సెంటర్ స్థాపన

నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 16

మహాత్మా గాంధీ యూనివర్సిటీ నల్గొండ నందు ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో సెంటర్ ఫర్ ఎక్సలెంట్ (టాస్క్,) హైదరాబాద్ మరియు ఎడ్యునేట్ న్యూ ఢిల్లీ వారి సహకారంతో 30 లక్షల వ్యయంతో సెంటర్ ను స్థాపించామని ఎంజియు ఉపకులపతి ప్రొఫెసర్ కాజా హుస్సేన్ పేర్కొన్నారు. ఈ సంస్థ నిర్వహించే నైపుణ్య శిక్షణ అభివృద్ధికి సహకారం అందించిన డాక్టర్ వై ప్రశాంతి ప్లేస్‌మెంట్ అధికారిని , డాక్టర్ సుధారాణి ప్రిన్సిపల్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డాక్టర్ జయంతి, హెడ్ డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ దుర్గాప్రసాద్ సిఎస్సి టాస్క్,ఎడ్యునేట్ సంస్థ అభినందిస్తూ శుక్రవారం సర్టిఫికెట్ మరియు మెమెంటోనీ టాస్క్,ఎడ్యునెట్ సంస్థ నుండి వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ కాజా అల్తాఫ్ హుస్సేన్ ,రిజిస్టర్



ప్రొఫెసర్ అల్వాల రవి అందజేశారు.కార్యక్రమంలో భాగంగా టాస్క్ ఎడ్యునెట్ న్యూఢిల్లీ వారు 25 కంప్యూటర్లు, సర్వర్, ప్రొజెక్టర్‌నను అందజేశారు. ఈ అవకాశంతో మహాత్మా గాంధీ యూనివర్సిటీ నందు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ట్రైనింగ్ మరియు ప్లేస్మెంట్ లో భాగంగా ఈ సంస్థ సహకారం అందిస్తుందని డాక్టర్ వై ప్రశాంతి ప్లేస్మెంట్ డైరెక్టర్ పేర్కొన్నారు.ఈ సంస్థ ఇప్పటివరకు ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం, విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించి వారికి ఇంటర్న్‌షిప్స్ , ప్లేస్మెంట్ అవకాశాన్ని కల్పిస్తారని, అదేవిధంగా టాస్క్ వారి సహకారంతో ఇంజనీరింగ్ చదువుతున్న ప్రతి విద్యార్థిని విద్యార్థికి ప్రస్తుతం ఉన్న నైపుణ్యాల మీద శిక్షణ ఇచ్చి వారి యొక్క ఉజ్వల భవిష్యత్తుకు తోడ్పడే విధంగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని ఉపకులపతి ప్రొఫెసర్ కాజా అల్తాఫ్ హుస్సేన్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ కూడా సద్వినియోగ పరుచుకుని తమ బంగారు భవిష్యత్తుకి బాటలు వేయాలని ప్రొఫెసర్ అలవాల రవి రిజిస్టర్ పేర్కొన్నారు. సుధీర్ క్లస్టర్ మేనేజర్ టాస్క్ సంస్థ నుండి తమ సేవలు ఎంజియు క్యాంపస్ మరియు అనుబంధ సంస్థలకు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధారాణి ప్రిన్సిపల్ ఇంజనీరింగ్ కాలేజ్ డాక్టర్ ప్రశాంతి ప్లేస్మెంట్ ఆఫీసర్ , సుధీర్ టాస్క్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగాలు వృధా కానివ్వం!:

మరిపెడ ప్రభాతవార్త

సర్వర్ పాకిస్తాన్ ఉగ్రవాదుల చేతిలో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను వృధా కానివ్వమని హౌసింగ్ బోర్డ్ రేమాన్ మసీద్ అధ్యక్షులు సయ్యద్ సర్వర్ అన్నారు. శుక్రవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ రెహమాన్ మసీద్ అధ్యక్షులు వారి ఆధ్వర్యంలో నవాజ్ అనంతరం వీర మరణం పొందిన జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! పాకిస్తాన్ పై తన ప్రాణాలను పణంగా పెట్టి సైనికులు పోరాటం చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. దేశ రక్షణలో యువతి, యువకులు ముందుండాలని వారు కోరారు. మోలానా సాజిద్ సాబ్ ,యాకూబ్ పాషా,జహంగీర్ సాబ్, అప్సర్ సాబ్, సయ్యద్ లతీఫ్,జాకీర్ హుస్సేన్, ఫైజ్ ఖాన్, అవేస్,భాషిత్ ఖాన్, మటన్ సలీం, అమీర్ బాబా, ఉన్నారు.

## గ్రామ దేవతల గుళ్ళకు విరాళాలు



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 16

నార్కట్పల్లిలో పునర్నిర్మాణం జరుగుచున్న నాలుగు గ్రామ దేవతల గుళ్లకు మరియు పండుగ ఖర్చుల నిమిత్తం తమ వంతు విరాళంగా పట్టణ కేంద్రానికి చెందిన డాక్టర్ పాల్వాయి భాస్కర రావు 20,000 రూపాయలు, బోయపల్లి శ్రీనివాస్ మరియు శ్రవణ్ మూడు గ్రామదేవతల గుళ్లకు రంగులు వేయిస్తామని ముందుకు వచ్చారు.అదేవిధంగా హోటల్ వ్యాపారి ఈసం బాలరాజు దంపతులు 5,000 రూపాయలు తమ వంతుగా విరాళం అందజేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, రాధారపు బిక్షపతి, సామ కొండల్ రెడ్డి, మిరియాల రాములు, కమ్మంపాటి రాములు, నడింపల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదాతకు నివాళిగా అన్నదానం



నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 16

ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన పట్టణ కేంద్రానికి చెందిన మంద నగేష్ తన మరణానంతరం నేత్రదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచినవ ఇషయం తెలిసినదే.కాగా ఆయన జ్ఞాపకార్థం పట్టణ కేంద్రంలో ప్రతినిత్యం నిరుపేదలకు, బాటసారులకు అన్నదానం చేస్తున్న మనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం జ్ఞాపకార్థం సందర్భంగా నిరుపేదలకు బాటసారులకు నిస్సహాయులకు శుక్రవారం అంగడి సందర్భంగా 200 మందికి అన్నదానం చేయడం చేశారు నగేష్ కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషం కలిగింది అని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.నార్కెట్ పల్లి లో మనం స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ప్రతిరోజూ ఉచిత భోజనం కార్యక్రమంకు దాతలు సహాయ సహకారాలు అందించాలని దాతలు, సంస్థ నిర్వాహకులు దైద నాగరాజు విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణ హితంగా వర్మి కంపోస్ట్

**అధికారులకు,మల్టీ పర్పస్ సిబ్బందికి శిక్షణ**



మునుగోడు మే 16 ప్రభాత వార్త

మండల పరిధిలోని కచలపురం గ్రామపంచాయతీలోని సెగ్రిగేషన్ షెడ్ లో వర్మి కంపోస్ట్ తయారీపై మునుగోడు, చండూరు, గట్టుప్పల మండలాధికారులు, మండల పంచాయతీ కార్యదర్శులు, మల్టీ పర్పస్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఇంచార్జ్ మండల అభివృద్ధి అధికారి విజయ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, దేవరకొండ డిఎల్పిఒ శంకర్ నాయక్ హాజరై మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి, వాటిని ఉపయోగించి వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని తెలియజేశారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గిస్తూ, పర్యావరణ హితంగా ఎరువుల తయారీ చేయడం ద్వారా గ్రామ పంచాయతీలకు అదనపు ఆదాయ వనరులు ఎలా సమకూర్చుకోవాలి తెలియజేశారు.ఈ శిక్షణ ద్వారా పంచాయతీ సిబ్బందిలో చెత్త నిర్వహణ పై అవగాహన పెరగడమే కాకుండా, వ్యర్థాలను ఉపయుక్తంగా మార్చుకునే దిశగా గ్రామస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మండలం ఎంపీడీవో యాదగిరి, గట్టుప్పల మండలం మాధవరెడ్డి, మునుగోడు ఎంపిఓ స్వరూప రాణి, ఎస్ బి ఎం కోఆర్డినేటర్ మొయినావుద్దీన్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# యువత ప్రతిభ కనబర్చి ఉన్నతస్థాయికి ఎదగాలి

**-ముగిసిన ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడా పోటీలు**

*మిర్యాలగూడ, మే 16 (ప్రభాతవార్త*





ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు గత మూడు రోజుల నుండి నిర్వహిస్తున్న సుదర్శన్ అన్న యువసేన కమిటీ అధ్వర్యంలో మిర్యాలగూడ మండలం తడకమళ్ల గ్రామంలో గురువారం రాత్రితో పోటీలు ముగిశాయి. ప్రథమ-కల్లూరు, ద్వితీయ అలగడప, తృతీయ- తుంగతుర్తి, 4వ బహుమతి తుంగతుర్తి, 5వ బహుమతి బెటాలియన్-12, 6వ బహుమతి-తడకమళ్ల, 7వ బహుమతి నడిగూడెం, 8వ తడకమళ్ల, 9,10 జాయింట్ కేతేపల్లి, రావులపెంట, తడకమళ్ల జట్లు బహుమతులు గెలుపొందాయి. సుమారు 40 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, కాంగ్రెస్ మండల నాయకులు గుండు నరేందర్‌గౌడ్, పిఎటిలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

యువత చదువుతో పాటు క్రీడల్లో పట్టు సాధించి ఉన్నతస్థాయికి ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)అన్నారు.




## రైతులు అందుబాటులో ఉన్న విత్తనాలను వినియోగించుకో వాలి

**పిఎసిఎస్ ఛైర్మన్ రాములు యాదవ్**

*మాడుగులపల్లి, మే 16(ప్రభాత వార్త*



తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ చేత ధ్రువీకరించివిత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని, రైతులు ఇతర ప్రయివేట్ కంపెనీల విత్తనాలను వాడి మోసపోవద్దని, వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఎసిఎస్ ) చైర్మన్ జడ రాములు యాదవ్ తెలిపారు . రైతులు పిఎసిఎస్ లో అందుబాటులో ఉన్న నాన్యమైన విత్తనాలు. పెసల్లు, మినుములు, కంది, వేరుశనగ, కొర్రలు, జొన్నలు, మొక్కజొన్న, పశుగ్రాసం జొన్నలు, గడ్డి జొన్న ల విత్తనాలు కొనుగోలు చేసి అధిక దిగుబడి పొందవలసినదిగా తెలిపారు.

## నిజమైన లబ్ధిదారులకే సంక్షేమ పథకాలు

*మాడుగులపల్లి, మే 16(ప్రభాతవార్త*



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని అందించనున్న సంక్షేమ పథకాలను నిజమైన లబ్ధిదారులకే అందించ నున్నట్లు, గ్రామాల లో గిట్టని వారు, ఇతర పార్టీల నాయకులు, కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను చూసి, ఓర్వలేక తప్పుడు ప్రచారం చేస్తున్నారని, అలాంటి ప్రచారాలను నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. నిజమైన లబ్ధిదారులకు, పేదలకు మాత్రమే సంక్షేమ పథకాల ఎంపిక జరుగుతుందని, లబ్ధిదారుల ఎంపిక అధికారుల సమక్షంలో నే జరుగుతుందని, ప్రలోబాలకు గురికావద్దని మండల ప్రజలకు సూచించారు.

# సమగ్ర వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పించాలి

**ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

*మిర్యాలగూడ. మే 16 (ప్రభాతవార్త:*

రైతుల ఆర్థికా భివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సస్యరక్షణ కొరకు నూతన వ్యవసాయ పద్ధతులతోపాటు, భూసార పరిరక్షణ, యాంత్రికరణ వినియోగం తదితర పలు అంశాలతో రైతులకు సమగ్ర వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్ ) అన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం సౌజన్యంతో వినూత్నంగా చేపడుతున్న "రైతుల ముంగిట్లోకి శాస్త్రవేత్తలు" అనే కార్యక్రమాన్ని శుక్రవారం మండలంలోని జప్తి వీరప్ప గూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి మాట్లాడుతూ రైతులకు సాగునీటి ఆదాతో సమగ్ర సాగునీటి వినియోగం, వ్యవసాయ పెట్టుబడులను తగ్గించుకోవడంతో పాటు నేల ఆరోగ్యాన్ని పరిరక్షి ంచేందుకు తక్కువ యూరియా వాడకం పంటల మార్పిడితో సుస్థిరాదాయాన్ని పొందే పలు అంశాలపై శాస్త్రవేత్తలు అందిస్తున్న సూచనలు పాటించి లాభసాటి వ్యవసాయం వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు, వ్యవసాయా నుబంధరంగాలను, ఉద్యానవన పంటలు, పామాయిల్, కూరగాయల సాగు ప్రోత్స హించడం ద్వారా అధిక ఫల సా యం పొందే మార్గాలను అన్వేషించాలన్నారు. అనంతరం జిల్లా ఉద్యానవన శాఖా ధికారి అనంతరెడ్డి మాట్లాడుతూ కూరగాయల సాగు తో పాటు, పళ్ళతోటలు, అంతర్ పంటల సాగు, పౌల్ట్రీ పై రైతులకు అవగాహన కలిగించే ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంప సాగర్ వ్యవసాయ పరిశోధన స్థానం హెడ్ డాక్టర్



ఎన్. లింగయ్య మాట్లాడుతూ నాణ్యమైన విత్తనాల ఎంపిక వాటి లభ్యతపై రైతులు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచనలు పాటించడంతోపాటు, లైసెన్స్ కలిగిన దుకాణాలలో విత్తనాలనుకొని వారిచ్చే రశీ దు లను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరుచుకోవాలన్నారు. విచక్షణారహితంగా రసాయని క ఎరువుల వినియోగాన్ని తగ్గించి నేల ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి వ్యవసాయ సహాయసం చాలకులు, మండల వ్యవసాయ అధికారి దీ రావత్ సైదా నాయక్, కృషి విజ్ఞాన కేంద్రం కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రశేఖర్, రాములమ్మ, మత్స్యశాఖ అధికారి కిషోర్, ఆత్మ ఏటీఎం కృష్ణ నాయక్, ఆత్మ చైర్మన్ శ్రీనివాసరావు, విత్తనం, విత్తనో తృప్తి సంస్థ అధికారులు రాంబాబు, నరసింహ, మాజీ ఎంపీపీ ఎస్ కే జిందా, ఆపిదయ రైతులు వంకాయలపాటి చలపతిరావు, శ్రీనివాసరావు ఏఈఓ లు షఫీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

*మిర్యాలగూడ. మే 16 (ప్రభావతవార్త*



కేంద్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను భేషరతుగా అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృజన, సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడలో జరిగిన భారత జాతీయ మహిళా సమాఖ్య నియోజకవర్గ మహాసభకు హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తు సరుకుల ధరలు అదుపు చేయడంలో విఫలమైందన్నారు. అందాల పోటీల పేరుతో సుందరాంగులని పిలిపించి, తెలంగాణ ఆడపడుచులచే వారి కాళ్ళ కడిగించడం మహిళలఆత్మగౌరవం దెబ్బతినే చర్య అన్నారు. దాశర్ల దుర్గమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎర్రబోతు పద్మ, ఎస్కే షమీం, శాంతి, ఎండి సయ్యద్, లింగ నాయక్, యాదగిరి పోలేపల్లి ఉదయ్ కుమార్ ఎర్ర ప్రమీల పోలేపల్లి మమత లింగంపల్లి సైదమ్మ కోటమ్మ మచ్చ శైలజ సైదమ్మరజియా సుశీల సీత ఎస్ పద్మ తదితరులు పాల్గొన్నారు

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

*త్రిపురారం.(ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లానాయకులు కొప్పు వెంకన్న అన్నారు. రైతు సంఘం, సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండల కేంద్రంలో సమ్మె పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు గోగులఆ ధ్రయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలతో ప్రస్తుతం అమలు చేస్తున్న కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు నల్ల చట్టాలను, తీసుకువచ్చే చర్యలతో పాటు వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసే చర్యలను నిరసిస్తూ స్వామినాథన్ కమిషన్ను సిఫారసులు వెంటనే అమలు చేయాలని కోరుతూ అన్ని వర్గాల ప్రజలను ఏకం చేస్తూ చేపడుతున్న ప్రజా పోరాటాలను విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి లో ఇచ్చిన హామీలను అమలు చేసే విధంగా పార్టీ ప్రజలను సంఘటిత పార్టీ ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడంతో పాటు కూలీలకు ఉపాధి అవకాశాలు, పనులు లేక వలసలతో దుర్భర జీవితం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ కే జానీ, ఆటో, హమాలి యూనియన్ ల నాయకులు జలంధర్, లక్ష్మ ణ్, రాంబాబు, సైదులు వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



# పగటిపూట దోమకాటు తో డెంగ్యూ వచ్చే ప్రమాదం

## మండల వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ నాయక్

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాత వార్త:*
పగటిపూట కుట్టే దోమ వల్ల డెంగ్యూ వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని మండ ల వైద్యాధికారి డాక్టర్ వేణు గోపాల్ నాయక్ అన్నారు. మే 16 న జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా హుజూర్ నగర్ పట్టణంలోని 8 వ, వార్డు గోవిందాపురం లో డెంగ్యూ అవగాహన ర్యాలీని వైద్య సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం !!ఈడెస్!!రకానికి!! చెందిన ఆడ దోమల !!ద్వారా వ్యాపిస్తుందని 101 నుంచి 105 డిగ్రీల ఫారన్‌హీట్ జ్వరం హఠా త్తుగా రావడంతో పాటు తీవ్రమైన తలనొప్పి,!!నడుము!!కింది భాగంలో తీవ్రమై!!ననొప్పి, కళ్ల మండటం



ఒళ్లనొప్పులు,!!కడుపులో!!తిప్పడం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయ న్నారు. డెంగ్యూ సోకితే తీవ్రంగా !!నీర సం,తలతిరగడం, ముక్కు నుంచి రక్త స్రావం, మలవిసర్జన నల్లగా రావడం జరుగుతుందన్నారు. వైద్య సిబ్బంది గ్రామీణలకు స్థానిక ప్రజలకు డ్రై డే గురించి అవగాహన కల్పించాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టుపక్కలా మురుగు నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించడం తో పాటు పాత కూలర్లు, టైర్లు, తొట్లలో ఓవర్ హెడ్ ట్యాంకుల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందుతాయని తప్పనిసరిగా వాటిపై మూతలను అమర్చాలని, ప్రతి ఒక్కరు ప్రతి శుక్ర వారం డ్రైడేగా పాటించి దోమల వ్యాప్తి ని అరికట్టే చర్య ల్లో పాల్గొని కృషి చేయాలని తెలిపారు. దోమల నుంచి రక్షణ కోసం దోమ తెరలు వాడటం, శరీరాన్ని పూర్తిగా కప్పే విధంగా దుస్తు లు ధరించడం తో పాటు ఓడోమస్, జెట్ కాయ ల్స్ వాడడం వలన దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్ర మంలో సి హెచ్ ఓ పద్మ, పి హెచ్ ఎన్ నూర్జహాన్ బేగం, హెల్త్ అసిస్టెంట్లు ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్, ప్రశాంతి, ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ ఆశా కార్యకర్తలు, వార్డు ప్రజ లు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణపై ర్యాలీ

*గరిడేపల్లి, మే 16, ప్రభాతవార్త :*
జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం గరిడేపల్లి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నరేష్ మాట్లాడుతూ దోమలు ప్రజా ఆరోగ్యానికి ప్రధాన శత్రువులు అన్నారు. దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా చికెన్ గునియా ఫైలేరియా వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. అందుకే దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని కోరారు. డెంగ్యూ దోమలు పగటిపూట మాత్రమే కుడతాయన్నారు. ప్రధానంగా ఇంటి పరిసరాలలో మురికి నీటి నిలవలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. వారానికి ఒకసారి ప్రతి శుక్రవారం డ్రై డే గా పాటించాలని కోరారు. ఇంటిలోని నీటి ఆవాసాలను వారానికి ఒకసారి శుభ్రం చేసి ఆరబెట్టాలని తెలిపారు. ఈ విధంగా చేయడం ద్వారా దోమలు పెట్టిన గుడ్లు లార్వాలు అంతరించిపోతాయని తెలిపారు. ఇంటి పరిసరాలలో వాడిపడేసిన పాత సీసాలు కొబ్బరి బొండాలు పాత డ్రమ్ములు పాత టైర్లు ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని కోరారు.



మురికి నీటి కాలువలలో చెత్త చెదారం లేకుండా నీరు సాఫీగా పారే విధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో త్రిపురం అంజన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్ ఏ రామకృష్ణ, పి హెచ్ ఎన్ శారద, సూపర్వైజర్ అంజయ్య గౌడ్, వెంకటరమణ, శ్రీనివాస్, ఉపేందర్, ఏఎన్ఎం లు సరస్వతి, కవిత, అంజలి, విజయ, సైదమ్మ, బాలకృష్ణ, ఆశా కార్యకర్తలు ఉమా, సైదమ్మ, అంజమ్మ, ఉపేంద్ర, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం 18 వ వార్డు ఇన్చార్జి గా యుగంధర్

*హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త*
:జాతీయ బీసీ సంక్షేమ సంఘం పట్టణం లోని 18 వ వార్డు ఇన్చార్జిగా ఎం యుగంధర్ చారి ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్య క్షులు దూళిపాల శ్రీనివాసరావు శుక్ర వారం ప్రకటించడంతోపాటు పీర్ల కొట్టం సెంటర్లో యుగంధర్ చారి కి నియామక పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాస్ మాట్లాడు తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా బలోపేతం చేస్తూ గ్రామ, పట్టణంలోని వార్డు శాఖలను ఏర్పాటు



చేస్తున్నట్లు తెలిపారు. బీసీ సంఘాన్ని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలను ఎదిరించడం తోపాటు దామాషా పద్ధతిలో రాజ్యాధికారం కోసం కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పరంగా బీసీ సామాజిక వర్గాలకు అందవలసి న సంక్షేమ పథకాలను సాధించే దిశ గా ఉద్యమం ముందు కొనసాగుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షు రాలు గూడెపు దీప, పట్టణ ఉపా ధ్యక్షులు చేపూరి నరసింహచారి, గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వరరావు, కుక్కునూరి శ్రీనివాస్, శెట్టి శ్రీనివాస్, కర్నే కృష్ణ, కొట్టు శేఖర్, రుద్రోజు శ్రీనివాస చారి, అన్నదానం గోపి తదితరులు పాల్గొన్నారు.

# రెయిన్‌బో కాలనీలో అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలి

## - మున్సిపల్ కమీషనర్‌కు వినతి

*హుజూర్‌నగర్‌టౌన్ మే 16 ప్రభాతవార్త*
హుజూర్‌నగర్ మున్సిపాల్టీ పరిధిలోని మాధవరాయినిగూడెం స్టేజి వద్ద ఉన్న రెయిన్‌బో కాలనీలో అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని కాలనీవాసులు కోరారు. శు క్రవారం కాలనీ సమస ్యలు పరిష్కరించాలని కమీషనర్ కె.శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కాలనీ గౌరవ అధ్యక్షుడు సయ్యద్ రఫీ, అధ ్యక్షడు జగజ్జీవన్‌రావులు మాట్లాడుతూ 5 సంవత్సరాల క్రిందట డిటిసిపి లేఅవుట్‌తో ఏర్పాటు చేయబడ్డ రెయిన్‌బో కాలనీకి ఒక కమిటీని ఏర్పాటు చేసుకున్నామని, నిబంధనల ప్రకారం 40 అడుగుల రోడ్డుతో మొదట డ్రైనేజీ నిరి ్మంచబడిందని కానీ కాలనీలో ఉన్న ఒక ప్రభుత్వ ఉద్యోగి, మరొక వ్యక్తి కాలనీలో ఏర్పాటు చేసిన డ్రైనేజీని పూర్తిగా మూసి ఆ



డ్రైనేజీపై కారు షెడ్లను ఏర్పాటుతోపాటు విశ్రాంతి తీసుకునే నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆరోపించారు. డ్రైనేజీ మూసి వేయడం వల్ల కాలనీలో ఉన్న అందరికీ మురుగు నీరు చేరి దుర్వాసన రావడంతోపాటు దోమలు, ఈగలు పెరిగి పారిశుద్ధ్యం సమస్యలు పెరిగాయన్నారు. అలాగే కాలనీలో ఉన్న లే అవుట్ స్థలంలో కొంత మంది స్థలాన్ని ఆక్రమించి నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలంలో రామాలయం నిర్మించడానికి జెండాలు పాతి పనులు మొ దలు పెట్టారని అన్నారు. కాలనీలో కొంతమంది వ్యక్తుల వల్ల డ్రైనేజీ సమస్య, ప్రభుత్వ స్థలం ఆక్రమణ వల్ల ఘర్షణలు తలెత్తే ప్రమాదం ఉందని ఈ విషయంలో విచారించి కాలనీ సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జక్కుల కొండలు,కార్యదర్శి సంజీవరావు,జాయింట్ సె క్రటరీ రాజారత్నం,కోశాధికారి ప్రభాకర్‌రెడ్డి,గౌరవ సలహాదారులు సురేష్,చీదెళ్ల సాయి,పఠాన్ హమీద్,గురునాథం పాల్గొన్నారు.




# వైభవంగా సంకష్ట హర చతుర్థి ఉత్సవం

*మేళ్లచెరువు మే 16 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅరకల గణపతి దేవాలయంలో, సువర్ణ కాలనీలో వేంచేసియున్న శ్రీవిఘ్నే శ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీవిజయ గణపతి ఆలయంలో శుక్రవారం సంకష్ట హరచతుర్థి ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా హోమములు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్య క్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,స్వర్ణ యాజి వెంకటనారాయణ,వామదేవ శివాచార్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చెరువు ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలని కలెక్టర్ కు వినతి



*నేరేడుచర్ల మే 16 ప్రభాతవార్త*
నేరేడుచర్ల మండలంపెంచికల్ దిన్నె చెరువును ఆక్రమించిన వారిపై చర్య తీసుకోవాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు,చెరువు భూమిని ఆక్రమించిన దానిని సర్వే జరిపి పకృతి సంపదను కాపాడి పేద మత్స్య కారుల జీవన భృతి కాపాడాలని, చెరువు చుట్టూ భూములు గల రైతులు చెరువును పూడ్చి సుమారుగా 70 ఎకరములు ఆక్రమించి కబ్జా చేశారనీ, పేద మత్స్య కారులమైన తాము అప్పుచేసి చేప పిల్లలను పోసి మత్స్య సంపద పెంచుచున్నామనీ చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన మరియు సొంత గ్రామానికి చెందిన కొందరు దొంగ తనంగా చేపలను దొంగిలించుటయే గాక కాపలా దారులను , సభ్యులను బెదిరింపులకు పాల్పడుతున్నారని తగు చర్య తీసుకోవాలి వినతి పత్రంలో పేర్కొన్నారు, వినతి పత్రం ఇచ్చిన వారిలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఇంజమూరి వెంకటయ్య సిరికొండ మట్టయ్య యామగాని లచ్చయ్య సిరికొండ నాగయ్య యడవల్లి వెంకటకృష్ణ సిద్ధపంగ సోమయ్య వలదాసు వేణు యామగాని రాంబాబు నరేష్ వెంకట రమణ రాచూరి సురేష్ యడవల్లి చంద్రయ్య జానయ్య వై ఎస్ సైదులు వలదాసు రాంబాబు కుక్కడపు ఉసేన్ వగ్గు సాగర్ తదితరులు ఉన్నారు

# చెరువులోకి దిగేందుకు మెట్ల ఏర్పాటు

*గరిడేపల్లి, మే 16, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని పొనుగోడు గ్రామంలో జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ద్వారా చెరువులోకి దిగేందుకు మెట్లను నిర్మిస్తున్నారు. జోక్ పిచ్చిరెడ్డి ఫౌండేషన్ కార్యదర్శి జోగు అరవింద రెడ్డి మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా గ్రామంలో ప్రజలకు అవసరమైన అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. బతకమ్మ ఉత్సవాల సందర్భంగా మహిళలు బతుకమ్మలను చెరువులో వదిలేందుకు ఇబ్బంది పడుతున్నారని దీని దృష్టిలో పెట్టుకొని జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ద్వారా లక్ష ఇరవై వేల తో చెరువులోకి దిగేందుకు మెట్లు నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా గ్రామ ప్రజలకు అవసరమైన వాటిని గుర్తించి మౌలిక వస్తువులను కల్పించినట్లు ఆయన తెలిపారు. మునుముందు గ్రామంలో ప్రజలకు చేయూతనందించే పలు కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

## వర్షపు చల్లదనంతో ఉల్లాసభరితంగా పల్లె ప్రదేశాలు

### ఆటలతో మిన్నుమరుస్తున్న యువత

*ఇనుగుర్తి ప్రభాతవార్త మే 16*



ఇటీవల వర్షాలు కురవడం వల్ల పల్లెప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావరణం ఎంతో చల్లగా, అనుకూలంగా మారింది నిన్నటి వరకు మండుటెండ వల్ల ఇంట్లో నుంచే బయటకు రావాలంటేనే భయపడిన యువకులు ఇప్పుడు స్వేచ్ఛగా బయటకి వచ్చి ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తున్నారు మండలంలోని పెద్దతండ గ్రామపంచాయతీ పరిధిలోని యువకులు క్రికెట్ ఆటకై మైదానాన్ని తయారు చేస్తూ పల్లెలు ఆటలతో నవ్వులతో సందడిగా మారాయి. చిన్నారులు వీధుల్లో పరుగు పరుగున ఆడి, పెద్దలు చెట్ల నీడల్లో చర్చలు సాగిస్తూ సేదతీరుతున్నారు వర్షం కురిసిన తర్వాత భూమికి తేటపలుకులు వచ్చి, గాలి కూడా తేమగా మారడంతో ప్రజలు హర్షాతిరేకంగా స్పందిస్తున్నారు. ఈ మారిన వాతావరణం ప్రజల మనసుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, ఆటలతో ఆనందాన్ని పంచుకుంటూ పల్లె యువత ఉల్లాసంగా గడిపేస్తోంది.

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

### ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

*నర్సింహులపేట... ప్రభాత వార్త*



ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ గంగా మాత ఉత్సవాల సందర్భంగా గంగమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవ కులస్తు ఆధ్వర్యంలో గంగాదేవి ఉత్సవాలను ఐక్యమత్యంతో ఘనంగా నిర్వహించడం పట్ల వారిని అభినందించారు ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తుందని మండలంలోని అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ సతీష్ గౌడ్ తోట సురేష్ లింగారెడ్డి యాకయ్య శ్రీనివాస్ మెహబూబ్ ఖాన్ కే రామకృష్ణ యాదగిరి సోమిరెడ్డి కులస్తులు ఉపేందర్ అవిలయ్య రమేష్ వీరన్న ముఖేష్ ఉపేందర్ భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామి సామాజిక తనిఖీ మండలస్థాయి సమావేశం

### -బినామీలతో బిల్లులు ఎత్తుకున్నారని ఆరోపణలు

*చిన్నగూడూరు,మే16,ప్రభాతవార్త:*

మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అబివృద్ధి అధికారి మధుసూదన్‌రాజు ఆధ్వర్యంలో ఉపాధిహామి సామాజిక తనిఖీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధిహామి పథకంలో గ్రామీణస్థాయిలో ఆడిట్ అధికారులు చేసిన సర్వేను అధికారులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉపాధిహామి పథకంలో జరిగిన పొరపాట్లను వివరించగా పని జరిగిన ప్రదేశంలో పని వివరాలను చూపించే బోర్డులను ఏర్పాటు చేయలేదని, పనికి వెళ్లకుండానే మాస్టర్‌లో హాజరువేసి డబ్బులు ఎత్తుకున్నారని, అధికారుల సంతకాలు లేకుండానే మాస్టర్ బిల్స్ చేశారని అన్నారు. ఒకరి పేరు మీదుగా మరోకరు బినామిగా పనికి వెళ్తున్నారని ఆరోపణలు వచ్చాయి. మండల వ్యాప్తంగా 1లక్ష49వేల780రూపాయల అవినీతి జరిగిందని జిల్లా అధికారి రికవరికి ఆదేశించారు. సామాజిక తనిఖీని తూతూ మంత్రంగా నిర్వహించారని పలువురు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామారావు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ ఆఫీసర్లు, ఆడిట్ అధికారులు పాల్గొన్నారు.

## ఏఈఓ సస్పెన్షన్ పై సర్వత్ర విమర్శ.

### అపవాదును మూట కట్టుకుంటున్న అధికారులు

*రాజాపేట, మే 16 ప్రభాతవార్త*

రాజాపేట మండలం దూది వెంకటాపురం ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం సంఘటన లో సెంటర్ ఇన్చార్జి ఏఈఓ పై సస్పెన్షన్ వేటు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వ్యాపారులు ఐజేపి కేంద్రంలో ధాన్యముకుప్పలు పోసిన సంఘటన పై అధికారులు తీసుకున్న అతివేగం నిర్ణయం తో వారు అభద్రత మూటకట్టుకున్నారు. నిజాయితీగా ఉద్యోగం చేస్తూ మొదటగా గుర్తించి అట్టి ధాన్యం రాశులను పక్కకు పెట్టి, ఐకెపి కేంద్రంలో దాన్యం కొనుగోలుకు ఎలాంటి అవకాశం ఇవ్వని ఏఈఓ సంబంధిత అధికారులకు ఇప్పటికప్పుడు సమాచారం ఇచ్చి రైతులకు పూర్తి సేవలు అందిస్తున్నప్పటికీ సదరు ఉద్యోగిని తప్పుబడుతూ, తప్పుడు సమాచారంతో జిల్లా అధికారులు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల సర్వత్ర విమర్శను ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని అటు రైతులు దూది వెంకటాపురం ఐకెపి కేంద్ర పరిధిలోని ప్రజలు నాయకులు బహిరంగంగా అధికారుల తీరును విమర్శిస్తూ, అధికారులు చేసిన పొరపాటును వెంటనే సరిదిద్దుకోవాలని లేనిపక్షంలో నిరసన ధర్నాలు తప్పవని హెచ్చరిస్తున్నారు. దీంతో కదలికలు మొదలైన జిల్లా అధికారులలో తీవ్ర చర్చ మొదలై దిద్దుబాటు చర్యల వైపు అడుగులు వేస్తున్నారు. నిస్వార్థంగా నిజాయితీగా ఉద్యోగం చేస్తూ లేనిపోని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏఈఓ పై సస్పెన్షన్ వేటు నిజాయితీగల ఉద్యోగుల విమర్శలను అధికారులు ఎదుర్కొంటున్నారు. వెంటనే ఏ.ఈ.ఓ సస్పెన్షన్ వేటు ఎత్తివేసి విధుల్లో చేర్చుకోవాలని అన్ని పార్టీల వారు, రైతులు, జర్నలిస్టు సంఘాలు, వివిధ శాఖల ఉద్యోగులు కోరుతున్నారు. ఏఈఓ ను ప్రత్యేకంగా అభినందించాల్సింది పోయి ఆరోపించడం జిల్లాస్థాయి అధికారులకు న్యాయం కాదన్నారు.

## తిరుమలేష్ దంపతులను సత్కరించిన కల్లూరి

*రాజాపేట, మే 16 ప్రభాతవార్త*



రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సట్టు తిరుమలేష్ రజని ల పెళ్లి రోజు సందర్భంగా శుక్రవారం టిఆర్ఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కల్లూరి రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సత్కరించారు. రాజకీయంగా మరింత ఎదగాలని, కుటుంబం ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలని రామచంద్రారెడ్డి కోరుకున్నారు. ఈయన వెంట రేణిగుంట మాజీ సర్పంచి బోళ్ళ కొండల్ రెడ్డి, కొలుపుల హరినాథ్, బోళ్ల నర్సిరెడ్డి బట్టు రాజు పంతులు తదితరులు ఉన్నారు.

## ఆర్ టి ఐ కమీషనర్ను సన్మానించిన గ్రామస్తులు



*తుర్కపల్లి ,మే 16 ప్రభాతవార్త*

త్తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన బొరెడ్డి అయోధ్య రెడ్డి సమాచార హక్కు చట్టం కమీషనర్ గా నియమితులైన సందర్భంగా తుర్కపల్లి గ్రామస్తులు శుక్రవారం ఆయనను హైదరాబాదులో సమాచార భవన్లో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వభారత్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ దశరథ గౌడ్, పల్లె పహాడ్ మాజీ సోక్కుల మోహన్ రెడ్డి ,కొండాపురం మాజీ సర్పంచ్ సింగం వెంకటేశం, నాయకులు పసుల వెంకటేశం, ముక్తార్ పాషా, సీనియర్ జర్నలిస్టు పెండెం రవి, పాల్గొన్నారు

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



*రాజాపేట, మే 16 ప్రభాతవా ర్త*

రాజపేట మండల కేంద్రానికి చెందిన చింతం అశోక్ లత ల ఏకైక కుమార్తె సాగరిక ఉదయ్ ల వివాహం శుక్రవారం జరగగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాల్గొని ఆశీర్వదించారు. చింతం మంజుల రాజేశ్వర్ దంపతుల ఆహ్వానం మేరకు వివాహ వేడుకల్లో బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈయన వెంట రాజపేట పట్టణ మండల నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

## యాదగిరి గుట్ట వార్త



## లైసెన్స్ లేనివారు, చిన్నపిల్లలు వాహనాలు నడపరాదు : ఎస్సై అనిల్ కు

*రాజాపేట మే 16 ప్రభాతవా ర్త*



లైసెన్సు లేనివారు చిన్న పిల్లలు వాహనాలు నడప రాదని ఎస్ఐ అనిల్ కుమార్ అన్నారు. శుక్రవారం రాజపేట మండలం నమిల క్రాస్ రోడ్ వద్ద పోలీస్ బృందంతో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. కార్లు నడిపేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలని చెప్పారు. తల్లిదండ్రులు చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. నిషేధిత వస్తువులను వాహనాలలో తరలిస్తే అట్టి వాహనాలను సీజ్ చేసి యజమానిపై, డ్రైవర్ పై కేసులు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ హెచ్చరించారు. ట్రాఫిక్,రోడ్డు నిబంధనలు పాటిస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవని, ద్విచక్ర వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు.

## వేసవి శిబిరంలో విద్యార్థులకు ప్రారంభమైన శిక్షణ



*రాజాపేట, మే 16 ప్రభాతవా ర్త*

మూడు పాఠశాలల్లో 15 రోజుల పాటు జరిగే ఆరు నుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక వేసవి శిబిరాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. రాజాపేట, రఘునాథపూర్, చల్లూరు పాఠశాలలలో ఉల్లాసముగా కొనసాగుతున్నాయి. శిభిరాలలో యోగ, ధ్యానం, చెస్ ఆట, క్యారమ్ ఆట , మోటివేషన్ ఉపన్యాసాలు, నీతి కథలు, చిత్ర లేఖనం , బొమ్మల తయారీ విధానం మొదలగు వాటికి తర్ఫీదు ఇస్తున్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు కె. మనోజ్ కుమార్, బి. వసంత, ఎస్. జయంత, ఉపాధ్యాయులు, తదితరులు ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలను పరామర్శించిన గొంగిడి



*రాజాపేట మే 16 ప్రభాతవార్త*

ర్తాజపేట మండలం బొందుగుల గ్రామంలో పలు కుటుంబాలను శుక్రవారం మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి పరామర్శించారు.రాజపేట మండలం బొందుగుల గ్రామం, గోధుమ కుంటకు చెందిన టిఆర్ఎస్ యువజన నాయకులు అక్కినపల్లి కృష్ణారెడ్డి తండ్రి అక్కనపల్లి రామ్ రెడ్డి, డొంకెన అశోక్, గోపగాని నాగమణి లు ఇటీవల మరణించగా ఆయా కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామిరెడ్డి, మండల యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మర్ల నాగరాజు, మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచి బొంగోని ఉప్పలయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు పుప్పాల సిద్దులు, ఇప్ప వెంకటయ్య, టిఆర్ఎస్ యువజన నాయకులు గోల్లూరి శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల విప్లవ కెరటం కామ్రేడ్ మారోజు వీరన్న

.తుంగతుర్తి. మే 16. ప్రభాతవార్త



వెట్టి చాకిరి విముక్తి పీడిత కళల కోసం అంటరానితనం విముక్తి కోసం పోరాటం చేసిన బహుజనుల విప్లవ కెరటం కామ్రేడ్ మారోజు వీరన్న అని ఎమ్మెల్యే మందులసామేలు అన్నారు. శుక్రవారంమండల పరిధిలోని కర్విరాల కొత్తగూడెం వద్ద మారోజు వీరన్న 26వవర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి నా అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమందిని వీరులనుకన్న గడ్డ కొత్తగూడెం గడ్డ అని ఈ గడ్డ లో భీమ్ రెడ్డి నరసింహారెడ్డి .మల్లు స్వరాజ్యం. మారెపంగు మైసయ్య.మారోజు వీరన్న ను కన్న గడ్డ కొత్తగూడెం గడ్డ అని ఈ గడ్డకు ఎంతో చరిత్ర ఉందని అన్నారు.కామ్రేడ్ మారోజు వీరన్న 1999 మే 16 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోఆనాటి టీడీపీ చంద్రబాబు ప్రభుత్వం బూటకపు ఎన్ కౌంటర్ చేసి రాజకీయ హత్య చేయడం జరిగిందని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పిన విధంగా చిన్న రాష్ట్రాల వల్లే అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయని, బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని చెప్పిన ఉద్యమ కెరటం మారోజు వీరన్న అని అన్నారు. వీరన్న కన్న కలలు సాకారం అయినప్పుడే మనమంతా వీరన్నకిచ్చే ఘన మైన నివాళి అని పేర్కొన్నారు. దేశంలో విప్లవం విజయవంతం కావాలంటే కుల, వర్గ జమిలి పోరాటాల ద్వారానే విజయవంతం అవుతుందని చెప్పిన ఒకే ఒక్క వ్యక్తి మారోజు వీరన్న అని కొనియాడారు. కొత్తగూడెంలోవీరన్న విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మారోజు వీరన్న సతీమణి మారోజు చైతన్య, కూతురు మారోజు దిశ డాక్టర్ చెరుకు సుధాకర్ దాసోజు లలిత, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, బద్రు నాయక. మారోజు మారోజు వేదాంత మోర్యవివిధ ప్రజాసంఘాల నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



జాతీయ డెంగ్యూ నివారణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రం లో వైద్య ఆరోగ్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు.అనంతరం జరిగిన కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కోటా చలం పాల్గొని మాట్లాడుతూ వైద్య సిబ్బంది రాబోయే వర్షాకాలం లో ఎప్పటికప్పుడు పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహనా కల్పిస్తూ డెంగ్యూ వ్యాధి పట్ల అప్రమత్తం గా ఉండేటట్లు చూడాలని సూచించారు.డెంగ్యూ వ్యాధి ఏడీస్ ఈజీప్ట్ అనే దోమ ద్వారా ఒకరినుంచి ఒకరికి వ్యాపిస్తుంది అని తెలిపారు. దోమలు ఇండ్ల పరిసరాలలో ఉన్న గాబులు, తొట్లు, డ్రమ్ములు, ట్యాంకుల లో ఉన్న నీటి నిలువ లో మరియు పాత టైర్లు, ఎయిర్ కూలర్ల లో, పూల కుండీలలో నిలువ ఉన్న నీటిలో గుడ్లు పెట్టి వృద్ధి చెందుతాయాన్నారు. కావున పైన తెలిపిన వాటిలో ఎప్పటికప్పుడు వృధా గా ఉన్న నీరు నిలువ లేకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు.దోమల ద్వారా డెంగ్యూ, చిగున్ గున్య తో పాటు మలేరియా, బోధకాలు, మెదడువాపు వ్యాధులు వ్యాపిస్తున్నాయాన్నారు.డెంగ్యూ వ్యాధి ఎలీసా పద్ధతి ద్వారా నిర్వహించే రక్త పరీక్ష తోనే నిర్ధారించాలని తెలియజేసారు.జిల్లా మలేరియా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాజియా మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి నమోదు అయిన ప్రాంతం లో ఇండ్లలో దోమల నివారణకు మున్సిపల్, గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారం తో పైరేత్రం స్ప్రే నిర్వహిస్తున్నామన్నారు.వైద్య సిబ్బంది ఏఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు ప్రతి రోజు వారి ఏరియా లలో జ్వరం కేసులు సర్వే నిర్వహించాలని, ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రై డే ప్రోగ్రాం లో పాల్గొని పరిసరాల పరిశుభ్రత పై అవగాహనా కల్పించాలని తెలిపారు. ప్రజలందరూ పడుకునే సమయం లో దోమ తెరలు వాడి దోమలు కుట్టకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ జయ మోనోహరి, డాక్టర్ అశ్రీత, ఏ ఎం ఓ మోతిలాల్, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసరాజు, సూపర్వైసర్ వెంకన్న, మనోజ్ రెడ్డి, కడారి రమేష్, సైదులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



ధాన్యం త్వరిగతిన కాంటాలు వేసి మిల్లులకి తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన సూర్యాపేట మండలంలోని మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించే రాయినిగూడెం 2,ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే బాలెంల 2,పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎర్కారం,పిల్లలమర్రి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారుగా 90 శాతం ధాన్యం కొనుగోలు పూర్తి అయిందని మిగిలిన ధాన్యాన్ని సాధ్యం అయినంత త్వరగా పూర్తి అయ్యేలా కృషి చేస్తామని,లారీలను సర్దుబాటు చేసి కొనుగోలు కేంద్రాలకి పంపిస్తామని,అకాల వర్షాలకి వడ్లు తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని మూడు రోజులలో కాంటాలు వేసి ధాన్యం మిల్లులకి తరలించాలని సూచించారు.ఇప్పటివరకు మెప్మా రాయినిగూడెం 2 కొనుగోలు కేంద్రం నుండి 6220 క్వింటాలు, ఐకేపీ బాలెంల 2 నుండి 17000 క్వింటాలు, పి ఏ సి ఎస్ పిల్లలమర్రి నుండి 13,333 క్వింటాలు, ఎర్కారం నుండి 17000 క్వింటాలు ధాన్యం మిల్లులకి తరలించటం జరిగిందని సంబందిత నిర్వాహకులు అదనపు కలెక్టర్ కి వివరించారు.తిరుమలగిరి మండలంలోని ఎ ఎస్ ఆర్ రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. మిల్లర్లు కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీలను ఎక్కువ మంది హమాలీలను ఏర్పాటు చేసుకొని వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్లు శ్యామ్ సుందర్ రెడ్డి, శ్రీనివాస్, సెంటర్ ఇంచార్జి లి ఫణీమా, పుష్ప లత, వెంకటరెడ్డి, సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## మంచి ధాన్యాన్ని మిల్లులకు పంపాలి.

తిరుమలగిరి మే 16. ప్రభాతవార్త.



తాలు తూర్పార పట్టిమంచి ధాన్యాన్ని మిల్లుకు ఎగుమతి చేయాలని జిల్లా అదన కలెక్టర్ రాంబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని ఎఎస్ఆర్ మిల్లును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచిగా లేని ధాన్యాన్ని పంపినట్లయితే బాగాలేదని మిల్లర్ రిజెక్ట్ చేస్తే దానికి పూర్తి బాధ్యత సిసి, వివోఏ, కమిటీ మెంబర్లదే అని చెప్పారు. జనగామ జిల్లాలోని మిల్లుల యాజమానులు సూర్యాపేట జిల్లా నుండి వస్తున్న దాన్యం తూర్పార పట్టకుండా నాణ్యత ప్రమాణాలు లేకుండా పంపిస్తున్నారని రాష్ట్ర సివిల్ సప్లై శాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేశారని తెలిపారు. ఐకెపి సిబ్బందిని తప్పకుండా నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ తూర్పార పట్టించిన ధాన్యాన్ని మాత్రమే మిల్లుకు ఎగుమతి చేయాలని ఆదేశించారు.ఎవరైనా ఈ విషయంలో నిరక్ష్యంగా ప్రవర్తిస్తే వారిపైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జెసి వెంట తహసిల్దార్ బి.హరి ప్రసాద్, ఏపీఎం మధుసూదన్, ఎఈఓ చైతన్య, మిల్లు యాజమానులు ఉన్నారు.

## నూతన పిఎస్టిగా ఎన్నిక

తిరుమలగిరి మే 16 ప్రభాతవార్త

సికింద్రాబాద్ డివిజన్ సూర్యాపేట పరిధిలో తిరుమలగిరి శాటిలైట్ బ్రాంచ్ 4 వ సర్వసభ్య సమావేశం సికింద్రాబాద్ డివిజన్ అధ్యక్షుడు పోతుల రామస్వామి ఆధ్వర్యంలో బ్రాంచ్ అధ్యక్షులు కడారి సోమయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సౌత్ సెంట్రల్ జోన్ కోశాధికారి బుడగ వెంకటయ్య మరియు సికింద్రాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దొంతి నేని సునీల్ మరియు సూర్యాపేట బ్రాంచ్ అధ్యక్షులు మట్టపల్లి గంగయ్య యాదవ్ , ప్రధాన కార్యదర్శి బైరి రామమూర్తి, కోశాధికారి గుమ్మడవెల్లి శ్యాంసుందర్ , ఉపాధ్యక్షులు మాధగోని నాగయ్య గౌడ్ పాల్గొనడం జరిగింది. సమావేశనంతరం నూతన పిఎస్టి లు గా అధ్యక్షులు గిలకత్తుల సత్యనారాయణ , ప్రధాన కార్యదర్శిగా కుర్ర లింగయ్య , కోశాధికారిగా ఎస్కే యాకూబ్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఎన్నిక అనంతరం నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ బాధ్యతలు అప్పగించారు.

## భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ మహాదేవ నామేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం మూల నక్షత్రం, సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీ సరస్వతి అమ్మవారికి ఘనంగా అభిషేకం చేశారు. అనంతరం శ్రీ చక్ర దేవతకు మహిళా భక్తులచే కుంకుమ పూజ చేసి నీరాజన మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు మునగలేటి సంతోష్ శర్మ, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా మారోజు వీరన్న వర్ధంతి.

తిరుమలగిరి మే 16 ప్రభాతవార్త.

తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఘనంగా మారోజు వీరన్న గారి 26 వ వర్ధంతి శుక్రవారం నిర్వహించారు ర ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం సామాజిక తెలంగాణ మహాసభ కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించడం తో పాటు తెలంగాణ రావాలని కావాలని పోరు సల్పిన బహుజన కెరటం , వందలాది కుల సంఘాలకు దారి చూపిన దార్శనికుడు మారోజు వీరన్న అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో మలి దశ ఉద్యమానికి ఆ రోజు మారోజు ఊపిరందించారు.అణగారిన కులాలు,జాతులు,తెగలను ఐక్యం చెయ్యడానికి దళిత బహుజన మహాసభ స్థాపించారు.ఐక్య రాజకీయ ఉద్యమాల నిర్వహణ కోసం మహాజన ఫ్రంట్‌ను రూపొందించిన మహానియుడు అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో ఎంఎస్పి పార్టీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న , సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య , బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా నాయకులు కందుకూరి ప్రవీణ్ , బిసి సంక్షేమ సంఘం జిల్లా నాయకులు వంగరి బ్రహ్మం , ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను , విశ్వబ్రహ్మణ సంఘం నాయకులు సామయ్య చారి , ఉపేంద్ర చారి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కందుకూరి రమేష్ విజయ్ నాయక్ , అనగందుల మల్లేష్ , సంఘపాక రవి , చిరంజీవి , కందుకూరి శ్రీను , అంబేద్కర్ , దాసు తదితరులు పాల్గొన్నారు.



## పంటల సాగుపై రైతులకు అవగాహన

*చౌటుప్పల్, మే 16 ప్రభాతవార్త*

రైతులు పంటల సాగు చేసే ముందే పంటల సాగుపై అవగాహణ కల్పించడం వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. తంగడపల్లిలో గ్రామ వార్డు కార్యాలయంలో పంటల సాగుపై రైతులకు మండల వ్యవసాయ శాఖ అధికారి ముత్యాల నాగరాజు అద్యక్షతన శక్రవారం సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డా॥ బలరాం ముఖ్య అతిధిగా పాల్గొని వ్యవసాయ సాగులో తీసుకోవాల్సిన పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. సీజనల్ ముందు రైతులు కొనుగోలు చేసే విత్తనాలకు, ఎరువులకు విధిగా రశీదులు పొందాలన్నారు. డా॥కృష్ణ



మాట్లాడుతూ వరిలో నూతన వంగడాలను వాడాలని అందులో కెఎన్ఎం1638, ఆర్ఎన్ఆర్-15048, నాలుగు నెలల పంట కాలం కలిగిన రకాలను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో చౌటుప్పల్ మున్సిపాలిటీలని అభివృద్ధి చేస్తాం

*చౌటుప్పల్, మే 16 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని మున్సిపల్ ఛాంబర్స్ రాష్ట్ర చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. పట్టణంలోని 16వ వార్డు పరిధిలో గల సాయినగర్ కాలనీలో నూతనంగా చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను ఎఎంసి చైర్మన్ ఉబ్బు వెంకటయ్యతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో రానున్న రోజుల్లో చౌటుప్పల్ మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయడం కోసం కృషి చేయడం జరుగుతుదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహా, మాజీ కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, రావుల స్వామి,



ఆవుల ఏసు, శ్యామకూర యాదయ్య, ఎండి.ఎజాస్, కాలనీ వాసులు తదితరులున్నారు.




## ప్రభుత్వ పాఠశాల ముద్దు ప్రైవేట్ పాఠశాల వద్దు

*రాయపర్తి ప్రభాతవార్త మే 16*

రాయపర్తి మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుడు ఎం. సతీష్ కుమార్, రాయపర్తి గ్రామంలో ప్రో.జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి వాడ ఇల్లు ఇల్లు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించండి. వారికి ఉన్నతమైన విద్యను అందిస్తూ మెరుగైన ప్రతిభ కనబరిచే విధంగా పిల్లలను తీర్చిదిద్దుతామని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమమైన మెరుగైన విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు తగిన శిక్షణ పొంది ఉంటారు.

# బీభత్సవం సృష్టించిన అకాల వర్షాలు

### పిడుగుపాటుకు గురై రెండు పాడి గేదెలు, 13 గొర్రెలు
### ధ్వంసమైన ట్రాన్స్‌ఫార్మర్.. విరిగిపోయిన 27 విద్యుత్ స్తంభాలు
### తడిసి ముద్దయిన ధాన్యం రాశులు..
### కుకటి వేళ్ళతో కూలిపోయిన మహా వృక్షాలు
### నిచ్చిపోయిన రవాణా సౌకర్యాలు



*భువనగిరి/గుండాల, మే 16 ప్రభాతవార్త*

గురువారం రాత్రి కురిసిన అకాల వర్షాలు బీభత్సవం సృష్టించాయి. భయంకరమైన ఈదురు గాలులు వీయడంతో పెద్ద పెద్ద మహా వృహాలు సైతం కుకటి వేళ్లతో కూలిపోయి రోడ్లకు అడ్డంగా పడిపోయాయి. ప్రధానంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గుండాల మండలంలో ఈదురు గాలుల బీభత్సవానికి సుమారు 30 విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. ఇదే మండంలోని రామారం గ్రామంలో మల్లిపెద్ది బక్కారెడ్డి రైతుకు చెందిన రెండు పాడి గేదెలు పిడిగుపాటుకు గురై అక్కడిక్కడే మృతి చెందాయి. మృతి చెందిన పాడి గేదెల పాల ఉత్పత్తి పైనే కుటుంబ పోషణ సాగిస్తు బక్కారెడ్డి కుటుంబం చనిపోయిన గేదెలను చూసి విలపించారు. అదే విధంగా తుర్కల షాపురం గ్రామంలో శీల లింగస్వామి, జక్కుల లక్ష్మీ, సురిగెల జయమ్మల ఇండ్లు పూర్తిగా ఈదురు గాలుల బీభత్సవానికి ధ్వంసం అయ్యాయి. అదే విధంగా మరిపెడ గ్రామంలో ఐదు, పెద్దపడిశాలలో 4, సీతారాంపురంలో 4, పాచీళ్లల్లో 5, తుర్కల షాపురంలో 8 చొప్పున విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి. దీంతో మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరా నిల్చిపోవడంతో గ్రామాలు అందకారంగా మారిపోయాయి. గుండాల నుంచి వయా పెద్ద పడిశాల మీదుగా వస్తాకొండూరు గ్రామానికి వెళ్లే రోడ్డులో రోడ్డుకు ఇరువైపుల ఉన్న మహా వృహాలు కుకటి వేళ్లతో కూలిపోయి రోడ్డుకు



అడ్డంగా వడిపోయయాయి. దీంతో రవాణా సౌకర్యాలు పూర్తిగా నిల్చిపోయాయి. కూలిపోయిన విద్యుత్ స్తంబాలను ట్రాన్స్‌కో ఎఈ అంబాల నర్సింహులు, లైన్ ఇన్స్‌పెక్టర్, లైన్‌మెన్‌లు కూరాకుల అంజయ్య, వడిశల నర్సింహాల సారధ్యంలో యుద్ద ప్రాతిపధికన మరమ్మత్తు పనులు చేపట్టారు. రోడ్డుకు అడ్డంగా విరిగి పడిపోయిన చెట్లను పోలీసు, రెవిన్యూ, మండల పరిషత్ అధికారులు సమన్వయంతో వ్యవహారించి తొల గించడంతో నిల్చిపోయిన రవాణా సౌకర్యాలను పునరుద్దరించారు. ఇదిలా ఉండగా అడ్డగూడూరు మండలం డి.రేపాక గ్రామంలో ముక్కంల మహేష్‌కు చెందిన 7 గొర్రెలు, గొలుసుల నర్సయ్యకు చెందిన 3, సీతారాములుకు చెందిన 2, ముక్కంల మల్లయ్యకు చెందిన ఒక్క గొర్రె చొప్పున పిడిగుపాటుకు గురై అక్కడిక్కడే చనిపోయాయి. అకాల వర్షాలు, ఈదురు గాలులు బీభత్సవం సృష్టించడంతో గుండాల, మోత్కురు, అడ్డగూడూరు మండలాల పరిధిలో ధాన్యం రాసులు తడిసి ముద్ద అయ్యాయి. కొనుగోలు కేంద్రాలు వచ్చిన ధాన్యం రాశులు కొన్ని గ్రామాల్లో వరద ప్రవాహనికి కొట్టుకపోయిన సంఘటనలు సైతం లేకపోలేదు. వెల్మజాల గ్రామంలో తడిసి ముద్ద అయిన ధాన్యం రాశులను బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధులు పరిశీలించి కొనుగోలు కేంద్రాల్లో పేరుకపోయిన ధాన్యంను సకాలంలో తూకాలు వేసి రైతులను ఆదుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు దివాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పిడుగుపాటుకు గురై మృతి చెందిన గొర్రెలకు తక్షణం ప్రభుత్వం ఆర్ధిక సహాయం అందించి ఆదుకోవాలని జిల్లా గొర్రెలు, మేకల పెంపకం దారుల ప్రతినిధి కల్లూరి మల్లేశం జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా ఇండ్లు కూలిపోయిన బాదితుల వివరాలను స్థానిక రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ అనుములపురి అనసూర్య పరిశీలించి నష్ట పరిహారం అందేలా జిల్లా కలెక్టర్‌కు నివేధికలు పంపించారు.





## తడిచిన ధాన్యాన్ని రైతుల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కొనుగోలు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

యాసంగి సీజన్ లో తెలంగాణ రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని ధాన్యం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణారావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ డి.ఎస్. చౌహాన్ లతో కలిసి ధాన్యం కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కలెక్టరేట్ పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజ మద్దతు ధర పై కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, మన దగ్గర రికార్డ్ స్థాయిలో 57 లక్షల ఎకరాలలో వరి పంట సాగు జరిగిందని, ప్రభుత్వం దాదాపు 17 వేల కోట్ల ఖర్చు చేస్తూ 70 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేస్తుందని ,



వీటికి అదనంగా సన్న రకం ధాన్యానికి క్వింటాల్ 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసిన 48 గంటల్లో రైతులకు ఖాతాలో డబ్బు జమ అవుతుందని అన్నారు. భారీ స్థాయిలో కొనుగోలు జరుగుతున్నప్పటికీ మీడియా లో సరిగ్గా కవర్ కావడం లేదని అన్నారు. పత్రికలలో వచ్చే నెగటివ్ వార్తల స్పందించాలని, తప్పుడు వార్తలను తిప్పికొట్టాలని సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరించాలని అన్నారు. రాబోయే 15 రోజులలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రానున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీలు, రవాణా వాహనాల కొరత రాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని మంత్రి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

## పిల్లల జీవితాలను బాగు చేసే సువర్ణ అవకాశం ఉపాధ్యాయులదే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో చదివేందుకు వచ్చే విద్యార్థులకు మెరుగైన బోధన అందించేందుకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని ఓల్డ్ హైస్కూల్ జడ్పీహెచ్ఎస్ బాలురు, జడ్.పి.హెచ్.ఎస్ బాలికల పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నిర్వహించిన వేసవి శిక్షణ కార్యక్రమంలో ..జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్‌పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ, విద్యా శాఖలో ఒకే రోజు మార్పు సాధ్యం కాదని, నిర్విరామంగా ప్రయత్నం జరుగుతూ ఉండాలని అన్నారు. టీచర్ వృత్తి లో మనం కొనసాగడానికి ఒకే కారణం ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పిల్లలు మాత్రమేనని, నిరుపేద రైతులు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాల నుంచి వచ్చిన పిల్లల జీవితాలను బాగు చేసే అవకాశం మనకు



లభించిందని అన్నారు. భారత దేశంలో యువతకు మంచి విద్య నైపుణ్యం అందించగలిగితే సూపర్ పవర్ గా ఎదుగుతామని అన్నారు. చదువుకునేందుకు సామర్థం లేని పిల్లలు మన దగ్గర ఎవరూ లేరని, సమాజంలో మంచి పునాది ఉండాలంటే ఉపాధ్యాయులు కీలకమని అన్నారు. జిల్లాలోని ఉపాధ్యాయులకు మే 13 నుంచి మే 31 వరకు కంటెంట్ ఎన్ రిచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లైఫ్ స్కిల్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్ వంటి అంశాల పై గణిత , సోషల్ మండల రిసోర్స్ పర్సన్, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు, ఐఆర్పీ లకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు.

## 18 న ప్రకృతి వ్యవసాయం పై ఒకరోజు శిక్షసురభి గోశాల ఆధ్వర్యంలో గో ఆధారిత రైతు శిక్షణ శిబిరం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:జగిత్యాల మండలం టాటి పెల్లి సురభి గోశాల ఆధ్వర్యంలో రైతులకు గో ఆధారిత ప్రకృతి వ్యవసాయంపై ఒకరోజు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గోశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ తురగ రాజిరెడ్డి, బండారి కమలాకర్ రావు లు శుక్రవారం తెలిపారు. ఈనెల 18 ఆదివారం ఉదయం 8.00 నుండి సాయంత్రం వరకు సురభి గోశాల ఆవరణలో ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దేశ సౌభాగ్యం, సామాన్య ప్రజల ఆరోగ్యం, ఆర్థిక వికాసం, పర్యావరణ పరిరక్షణ కోసం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు ఈ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రసాయన ఎరువులు వాడకుండా సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అనంతపూర్ కు చెందిన దక్షి ణ భారత ప్రకృతి వ్యవసాయ శిక్షణ నిపుణులు నాగరాజు , ప్రకృతి వ్యవసాయ రైతు, శిక్షకులు రవీంద్ర నాయక్, మురళీధర గోశాల నిర్వాహకులు చెన్నమనేని పద్మ, గ్రామ వికాస ప్రాంత సంయోజకులు జిన్నా సత్యనారాయణ రెడ్డి తదితరులు హాజరయ్యే ఈ శిక్షణ కార్యక్రమానికి ప్రకృతి వ్యవసాయంపై ఆసక్తి గల రైతులు సతీ సమేతంగా హాజరై శిక్షణ పొంది సమాజానికి రసాయనాలు లేని సహజ సిద్ధమైన ఆహార ఉత్పత్తులను అందించాలని కోరుతున్నట్లు తెలిపారు. వివరాలకు 9440950647 నెంబర్ కు సంప్రదించాలని కోరారు.

## మహిళా సంఘాల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన ఏకారుప దుస్తులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త

జగిత్యాల మండలం రూరల్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మహిళా సంఘాల సభ్యుల ద్వారా ఏక రూప దుస్తులను ప్రతి విద్యార్థి కొలతల ప్రకారం మంచి నాణ్యతతో కుట్టించడం జరుగుతుందని రాష్ట్ర విద్యాశాఖ పరిశీలకులు డి.దుర్గ ప్రసాద్ అన్నారు శుక్రవారం రోజున జగిత్యాల ధరూర్ గ్రామంలో మథర్ థెరిసా గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో మహిళ సభ్యురాళ్లు కుదుతున్న ఏకారూప దుస్తుల యూనిట్ ని సందర్శించారు దుస్తుల తయారీ విధానం ఎన్ని పాఠశాలలు ఎంత మందికి కుడుతున్నారు తదితర అంశాలను



సభ్యులను అడిగి తెలుసుకున్నారుసెర్ప్ ఆధ్వర్యంలో మహిళలకు మంచి ఉపాధి అవకాశాలు లభిస్తుందని అలాగే సకాలంలో దుస్తులు అందివ్వాలని అన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి కె. రాము మాట్లాడుతు జిల్లాలో 667 పాఠశాలల్లో 47963 విద్యార్థులకు రెండు జతల చొప్పున దుస్తులు కుట్టించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ మహేష్ ఎపియం వి. గంగాధర్ సి. సి. పి.విద్యాసాగర్ వి. ఓ. ఏ. బాలే విజయ మండల సమాఖ్య అధ్యక్షురాలు డి.గంగభావని యూనిట్ సభ్యురాలు పులి సంగీత సుద్దాల జ్యోతి నవ్య విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు

## మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా, జైలు తప్పదు

## మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఒకరికి 05 రోజులు జైలు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

..జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తమ సిబ్బందితో కలిసి న్యూ బస్టాండ్ చౌరస్తాలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. ౣ తనిఖీలో దేవాండ్ల శ్రీధర్ , తండ్రి: పుల్ల రావు , 27 , భీమవరం, ఆంధ్ర ప్రదేశ్ అను వ్యక్తి 482 ఏం జి/100 ఏం ఎల్ ఆల్కహాల్ స్థాయి ద్వారా పట్టుబడగా , అతని పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసి స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ సెకండ్ క్లాస్ జి. కరుణాకర్ ముందు హాజరుపరుచగా అతనికి 05 రోజులు జైలు శిక్ష విధించడం జరిగిందనీ ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేష్ తెలిపారు..

## బుగ్గారంలో భూభారతి సదస్సు పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త

:జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శనివారం నాడు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించనున్నారు. ఈ సందర్భంగా జరుగనున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శ్రీ సత్యప్రసాద్ ప్రభుత్వ విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్ ,నిర్వహించనున్నట్లు తెలిపారుపాల్గొన్నారు.

## తొలి తరం నక్సలైట్ నారాయణ సార్ ఇక లేరు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సామాజిక తత్వవేత్తయుగకర్త తెలంగాణ తొలి బీసీ కమిషన్ చైర్మన్ బి ఎస్ రాములు తీవ్ర సంతాపం! ఆయన జగిత్యాల జైత్రయాత్ర యాత్ర నిర్మా త ల్లో ఒకరు. ఆయనను అందరు నారాయణ సార్ అని పిలుస్తారు. ఉద్యమంలో, జైలు లోపల కూడా సిద్ధాంత అధ్యయన తరగతులు చెప్పడంతో ఆయన్ని అందరు రాయణ సార్ అని పిలుస్తారు. ఆయన ది కోరుట్ల సమీపంలోని కల్లూరు గ్రామం పక్కన గల పల్లె. దాన్ని పల్లె అని పిలుస్తారు. . అందువల్ల పల్లెమీది నారాయణ, కల్లూరు నారాయణ అని కూడా పిలుస్తారు. ఆయన పూర్తిపేరు పండుగ నారాయణ. ఆ పల్లె పేరు సర్పరాజ్ పల్లె అని ఎవరికీ పెద్దగా తెలియదు. వారి మృతికి తీవ్ర సంతాపం. వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నారు నారాయణ ప్రజల మనిషి. ..కరీంనగర్ జిల్లాలో ఎదిగి వచ్చిన తొలి తరం నక్సలైట్ నాయకులలో నారాయణ సార్ ఒకరు. మూడు నెలలుగా లివర్ అన్న వాహిక వద్ద ఏర్పడిన కంతితో, జాండిస్ వ్యాధితో జీర్ణవ్యవస్థ వ్యవస్థకు అడ్డు పడి ఆపరేషన్ అయ్యి కోలుకున్నారు తిరిగి లీక్ కావడం తో మేనెల 15 వతేదీ గురువారం అర్ధరాత్రి తరువాత తుది శ్వాస విడిచారు. వారికి భార్య ఒక కొడుకు ఒక బిడ్డ. 1968 లో పయూసి చేసిన నారాయణ కొంత కాలం ప్రయివేటు బడి నడిపారు. ఆ వెంటనే ఉద్యమంలో రారు. ఆయన వయస్సు 75 ఏళ్ల . ఈ రోజు క్రవారం 16 మధ్యాహ్నం అంత్య క్రియలు నిర్వహించారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికిన ప్రభుత్వ విప్పు లు లక్ష్మణ్ కుమార్ ఆది శ్రీనివాస్ కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త





:జగిత్యాల జిల్లా పర్యటనకు వచ్చిన రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రాత్రి జగిత్యాల కలెక్టరేట్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ ఎస్పీ అశోక్ కుమార్ అదనపు కలెక్టర్ బిఎస్ లత, అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

